సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

సోమవారం • 8 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 163 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

క్యాన్సర్‌ను తరిమికొడదాం..



మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, రోగులకు సహాయం చేసేందుకు యునైటెడ్ సిస్టర్స్ ఫౌండేషన్, ఎరీనా ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బీచ్‌రోడ్డులో నిర్వహించిన పింక్ రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.
- న్యూస్‌లీడర్ / విశాఖపట్నం



కలెక్టర్ బుకాయింపు సెక్షన్

తన తప్పేమీ లేదంటూ ప్రకటన

ముందే పీపీ సలహా ఎందుకు తీసుకోలేదనేదే ప్రశ్న

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్:

మోసపోయిన ఎస్టీ యువతికి పరిహారం అందించే విషయంలో ఏయే సెక్షన్లు తారుమారయ్యాయో పక్కన పెడితే ప్రస్తుతం విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బుకాయింపు సెక్షన్‌ను ఫాలో అవుతున్నారు. ఈ విషయంలో తన తప్పిదం ఏదీ లేదంటూ ప్రకటన విడుదల చేశారు. కానీ ప్రకటన, బాధితురాలి ఫిర్యాదు కలిపి పరిశీలిస్తే కలెక్టర్ తప్పు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే నగరంలోని శివాజీపాలెం సమీపంలోని మంగాపురం కాలనీకి చెందిన సవర రూతు అనే ఎస్టీ యువతి తనను ఆకుల శివనారాయణమూర్తి అనే వ్యక్తి పెల్లి పేరిట మోసం చేశాడని 2016 ఆగస్టు 12న ఎంవీపీ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. దానిపై క్రైం.నెం 313/2016తో కేసు నమోదయ్యింది. ఈ తరహా

మిగతా 2లో ▶

ఎఫ్ఐఆర్‌లో వింత నెంబరు

ప్రియుడి చేతిలో మోసపోయిన బాధిత యువతి ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ షీట్‌లో ఒక వింత నెంబరు దర్శనమిస్తోంది. మరి పోలీసులకు ప్రత్యేకించి ప్రత్యేకమైన మొబైల్ నెట్‌వర్క్ ఉందో ఏమో గానీ సాధారణంగా అయితే అలాంటి నెంబరు ఏదీ ఉండదు. పరిహారం విషయంలో సెక్షన్లు మార్చడం, జాప్యం చేయడం వంటివి చేశారంటూ రూతు అనే ఎస్టీ యువతి కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఎంవీపీ పోలీసులు ఈ నెల 3వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఫిర్యాదు దారు పూర్తి వివరాలు ఉండాలి. అయితే ఆన్‌లైన్‌లో ఉన్న ఎఫ్ఐఆర్ కాపీలో ఆమె నెంబరు

మిగతా 2లో ▶



అసలు నిజం అమ్మకే తెలియాలి

నానాటికీ వివాదాస్పదమవుతున్న దుర్గగుడి పూజలు

న్యూస్‌లీడర్ @ విజయవాడ

విజయవాడ దుర్గ గుడిలో జరిగిన అర్ధరాత్రి పూజలు తాంత్రిక పూజలా ? కాదా ? జరిగినది శుద్ధి మాత్రమేనా ? లేక ఎవరైనా రాజకీయ నాయకుల కోసం పూజలు చేశారా ? అన్నది కేవలం అమ్మవారికి తప్ప ప్రస్తుతం ఎవరికీ తెలియని విషయంగా ఉంది. ఈ విషయంపై అర్చకులను విచారించిన పోలీసులు, ఆలయ ఈఓ, దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు వ్యాఖ్యలు చాలా విభిన్నంగా ఉన్నాయి. విషయం బయటకు పొక్కిన తర్వాత ఆలయ ఈఓ, ప్రధానర్చకుడు అసలు అక్కడ ఎలాంటి పూజలు జరగలేదని చెప్పారు. సీసీ టీవీ ఫుటేజ్ బయటికి వచ్చాక బయటి వ్యక్తి ఒకరు ఆలయంలోనికి

మిగతా 2లో ▶



పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం | 5 కె రన్‌లో ఎమ్మెల్యే గణబాబు | 3లో

రూ.3వేల కోసం హత్య

శ్రీహరిపురం జవహర్ నగర్‌లో సంచలనం • పోలీసుల అదుపులో నిందితుడు

గాజువాక, న్యూస్ లీడర్:

తెలిసిన వ్యక్తికి అప్పు ఇవ్వడమే అతడికి శాపంగా మారింది. ఇచ్చిన అప్పు తిరిగి అడిగినందుకు అప్పు తీసుకున్న వ్యక్తి హతమార్చిన దారుణ సంఘటన పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం దరి శ్రీహరిపురం జవహర్ నగర్‌లో చోటు చేసుకొంది. మల్కాపురం పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. 48వ వార్డుకు చెందిన మృతుడు దనరాజు కొద్ది నెలల క్రితం విదేశాలనుండి వచ్చాడని, అతనికి స్థానికంగా నివాసం ఉంటున్న

మిగతా 2లో ▶



నలుగురు జాతీయ పవర్ లిఫ్టర్లు మృతి

న్యూఢిల్లీ

దేశ రాజధాని శివార్లలో పొగమంచు నలుగురు జాతీయ పవర్ లిఫ్టర్ల ప్రాణాలను బలిగొంది. ఢిల్లీ నుంచి చండీగఢ్ వెళ్లే హైవేపై ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించగా, గత సంవత్సరం

మిగతా 2లో ▶



ప్రమాదంలో నుజ్జయిన కారు

చావు బతుకుల్లో మాజీ చాంపియన్!

అలీపూర్ సమీపంలో ఘటన









సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 8-1-2018

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388 **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300




HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155

కావలెను
బార్ - రెస్టారెంట్ లో పనిచేయుటకు అనుభవం గల కుక్స్ కావలెను.
90599 64829
74167 92939



కావలెను
ఇంటిలో పని చేయుటకు లేడీ కుక్ అసిస్టెంట్ కావలెను.
88856 51069



అమ్మకం
హెవీ గేజ్ కలిగిన 3 బర్నర్ స్టవ్, దోశ పెనం (4 దోశలు) కొత్తవి అమ్మకమునకు కలవు. హోటల్స్ కు అనుకూలం.
9133768362



డిష్ టి.వి. వారి ఫెస్టివల్ ఆఫర్స్
డిష్ టి.వి వారి కొత్త కనెక్షన్ రూ॥ 1499/-లకే 1నెల॥ ఉచితం రూ॥ 2899/- లకే, 3నెం॥ ఉచితం తెలుగు ఛానల్స్ నెలకు రూ॥ 51/- రిచార్జ్ చేయబడును.
వాయుపుత్ర ఏజెన్సీస్
అక్కయ్యపాలెం, విశాఖపట్నం
92474 72340
97035 04181

స్థలం అమ్మకం
అనకాపల్లి స్టేషన్ రోడ్డులో గల మళ్లవీధి దారిలో గల కోటంశెట్టి వారి వీధిలో 84.90 గజాల గల ఇంటి స్థలం అమ్మకానికి కలదు.
99894 58584

FREE HOTEL MANAGEMENT TRAINING & PLACEMENT
Qlf : 10th to Degree (P/F)
Age : 21 to 30 Years
IAHMT
Maddilapalem, Vizag
77992 34584
99129 45144

WANTED
SBI life లో టెలీకాలర్స్, కన్సల్టెన్స్, ఎస్‌హెచ్ కావలెను. పార్ట్ టైమ్ కొరకు రిటైర్డ్, వీఆర్ఎస్, హౌస్ వైఫ్స్, బిజినెస్ మ్యాన్స్, టీచర్స్, ఆడిటర్స్ కావలెను.
వయస్సు : 28 - 60 సం.
పాన్ కార్డుతో సంప్రదించగలరు.
79810 07139

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547

A1 SPOKEN ENGLISH
మీరు ఖచ్చితంగా ఇంగ్లీషులో మాట్లాడగలరు.
Batches From 6 a.m to 8 p.m.
Near NH 5, Sankaramatam Road, VSP.
9652 339 338
8790 861 891

సంక్రాంతి ఆఫర్
గాజువాకలో గ్రేటర్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్ 2&3 BHK 30 లక్షలకే. NO GST, నో ఎమ్యూనిటీస్, స్విమ్మింగ్ పూల్, జిమ్, ఎ.సి కమ్యూనిటీ హాల్, ఫ్రీ ఆఫ్ కాస్ట్.
కార్తికేయ దత్త శర్మ
75699 99446
85220 60006

అద్భుత అవకాశం
ప్రతి ఒక్కరికి 1000/- తో నెలకు 20వేలు సంపాదించుకునే అవకాశం
73829 15459
83416 76845

అనుభవం గల వెయిటర్స్, హెల్పర్స్, కెప్టెన్స్, క్లీనర్స్ కావలెను
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీలమెట్ట, వైజాగ్.
93931 09246
0891 - 2743637

TO-LET
FIRST FLOOR FOR OFFICE / GODOWN
V.S.CHETTY(Ayya)
Siri Enclave, 46-18-7, Mandavari Street, Dondaparthi, VSP-16.
98484 61916

ఉద్యోగ అవకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను.
జీతం : రూ.10,000/-లు నుండి
81424 85443
89199 92357

WANTED
ప్రముఖ MNC కంపెనీలలో ఉద్యోగాలు వాక్ ఇన్ ఇంటర్వ్యూస్ డైరెక్ట్ జాబ్స్
అర్హత : 10th INTER, DIPLOMA, I.T.I, any Degree, any P.G
8499012143, 9885568972

కావలెను
ఐస్‌క్రీం పార్లర్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
94939 39341

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
100 Hours CRASH COURSE FOR JEE (MAIN) - NEET
98850 80592

ఆడిషన్స్ జరుగుతున్నాయి
SVR SOMULAMMA PRODUCTIONS
నూతనంగా నిర్మిస్తున్న చిత్రానికి హీరో, హీరోయిన్స్ మరియు నూతన నటీనటులు కావలెను. ఆడిషన్స్ జరుగుతున్నాయి.. 6,7 జనవరి 2018 తేదీలలో
స్థలం: విశాఖపట్నం ఆర్.కె.బీచ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఎదిమవైపున ఉన్న టీ ప్లా గెస్ట్‌హౌస్‌లో జరుగును
నటనపై ఆసక్తి ఉన్నవారు ఆడిషన్స్‌లో పాల్గొనండి.
మరిన్ని వివరాలకు సంప్రదించండి
83175 27925
79953 60946

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స కొరకై సంప్రదించండి.
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

TO-LET
పూర్ణామార్కెట్ దగ్గర, మెయిన్ రోడ్ కి ఆనుకుని బ్యాంకు & ATMకి అనుకూలమైన షాప్స్ అద్దెకు కలవు.
FOR SALE
పూర్ణామార్కెట్ దగ్గర, మెయిన్ రోడ్ కి ఆనుకుని కమర్షియల్ షాపులు అమ్మకమునకు కలవు.
95731 00288
96526 28160

స్టాఫ్ కావలెను
అక్కయ్యపాలెం నందు గల ప్రముఖ పార్లర్‌లో పనిచేయుటకు
- వంట మాస్టార్
- చపాతి, పరోటా, పూరీ మాస్టర్
- వెజ్ కట్టర్
- స్టాల్ బాయ్స్ (స్త్రీ / పురుషులు)
- క్లీనర్స్ (స్త్రీ / పురుషులు)
- టీ మాస్టర్ కావలెను.

94405 55623
79951 51290


కావలెను
ఛత్తీస్ గడ్ లో స్కూల్ టీచర్లు B.Ed వారు కావలెను. జీతం : 30 వేలు వరకు. వైజాగ్‌లో ఆఫీస్ అటెండర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : 15 వేలు వరకు.
73862 12169

టైలర్స్ కావలెను
నైటీస్ కట్టుటకు అనుభవం గల టైలర్స్ మర్రిపాలెం ఏరియాలో పనిచేయుటకు కావలెను.
89789 18337

FREE EDUCATION
100% Scholarships Available For Higher Education.
BBA, BCA, B.Sc(Ag), B.Arch, B.Pharma, B.Tech, M.Tech, MBA, MCA, Nursing, Hotel Management, LLB etc..
Call Admission GURU
88005 52772
81215 27999

కావలెను
ప్రముఖ దినపత్రికలో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను.
కమీషన్ + బస్‌పాస్
89787 77537

లీడర్
చదవండి ! చదివించండి!!



ప్రభు ఎల్ రోయ్ ఎ.సి. ఫంక్షన్ హాల్
ఫార్చ్యూన్ హోటల్ ప్రక్కన, అమరావతి రెసిడెన్స్ డైమండ్ పార్కు రోడ్డు, విశాఖ-16.
ఫోన్: 98663 45299

అసలు నిజం అమ్మకే తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశించిన మాట వాస్తవం అని అంగీకరించారు. కానీ పూజలు జరగలేదన్నారు. అయితే పోలీసుల విచారణలో మాత్రం అర్చకులు పూజలు జరిగిన విషయాన్ని అంగీకరించారు. అమ్మవారికి కాళికా దేవి అవతారంలో పూజలు జరిపినట్టుగా ఒప్పుకున్నారు. తర్వాత సాధారణ అలంకరణ చేశామని, అయితే అది సరిగా కుదరనందునే మరుసటి రోజున ఒక గంట సమయం దర్శనాలు నిలిపివేసి తిరిగి అలంకరణ చేశామని చెప్పుకొచ్చారు.అయితే ఆలయ ఈఓ మాత్రం ఎలాంటి పూజలు జరగలేదని చెబుతున్నారు. ఇంకో నారా లోకేశ్‌ను ముఖ్యమంత్రిని చేయడానికే చంద్రబాబు ఈ పూజలు చేయించారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కానీ చంద్రబాబు చూస్తేనేమో నిజనిర్ధారణ కమిటీని వేసి నిజాయితీని చాటుకోవాలని చూస్తున్నారు. ఇకపోతే దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు కర్ర విరగదు,పాము చావదు అన్నట్టుగా పూజలు జరిగినట్టు ఇంకా రుజువు కాలేదు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా ఈ తాంత్రిక పూజల విషయంలో ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారు. అయితే ఎవరు ఎలా మాట్లాడినా సీసీ టీవీ ఫుటేజ్‌లో బయటి వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించినట్టు రుజువైనందున ఆలయ ఈఓ సూర్యకుమారిపై ముఖ్యమంత్రి బదిలీ వేటు వేశారు.కానీ పూజలు జరిగిన సమయంలో అర్చకులు సెక్యూరిటీ, ఏపీఎస్పీ కానిస్టేబుల్, లైన్ గార్డును దూరంగా పంపివేయడం మాత్రం పలు సందేహాలను రేకెత్తిస్తోంది. సాధారణ పూజలైతే వారిని వెళ్లిపొమ్మనడం ఎందుకని, జరగరానిదేదో జరిగింది గనుకనే వారిని పంపించేశారని పలువురు సందేహిస్తున్నారు. ఏదేమైనా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా త్వరిత గతిన నిజాలు తేల్చాలని పలువురుకోరుతున్నారు.

సవితా కోవింద్ వస్తున్నారని తెలిసి...

మరుసటి రోజు ఉదయం అమ్మవారి దర్శనార్థం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సతీమణి సవితా కోవింద్ వస్తున్నారని తెలిసి కూడా ముందు రోజు అర్ధరాత్రి ఆలయంలో పూజలు చేయడం పెద్ద చర్చకు తెరలేసింది. తాంత్రిక పూజలు నిర్వహించిన తరువాతే అమ్మవారిని రాష్ట్రపతి భార్య దర్శించుకున్నారు. ఈ విషయాన్ని కూడా పట్టించుకోకుండా పూజలు చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎఫ్ఐఆర్‌లో వింత నెంబరు

(మొదటి పేజీ తరువాయి)

999999999గా నమోదు చేశారు. దీంతో పాటుగా ఎఫ్ఐఆర్ కాపీలో పొందుపరచిన అడ్రస్‌లో కూడా ఆమె ప్రస్తుతం ఉండడం లేదు. అంటే ఫిర్యాదు దారు విషయంలో పోలీసులు ఎంత శ్రద్ధ కనబరుస్తున్నారనేది అర్థమవుతోంది. ఏదేమైనప్పటికీ ఇది పోలీసుల నిర్లక్ష్యం వలన జరిగిన తప్పిదమా లేక వివరాల గోప్యతకు పన్నిన వ్యూహమా అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే విషయమై పోలీసు ఉన్నతాధికారులను సంప్రదిస్తే వారు ఎలాంటి సమాధానం చెప్పడం లేదు.

బుకాయింపు సెక్షన్

(మొదటి పేజీ తరువాయి)

కేసుల్లో సహజంగానే బాధిత యువతికి రూ.3.75లక్షల పరిహారం అందాల్సి ఉంటుంది. కానీ సాంఘిక సంక్షేమ శాఖ డీడీ డి.వి. రమణమూర్తి సిఫార్సు మేరకు కలెక్టర్ ప్రవీణ్ 2016 సెప్టెంబర్ 29న రూ. 25వేల పరిహారం అందజేశారు. దీనిపై సదరు యువతి కోర్టును ఆశ్రయించింది. సెక్షన్లు మార్చి తనకు పూర్తి స్థాయి పరిహారం అందకుండా చేశారంటూ హైకోర్టులో కేసు వేసింది. ఆ తర్వాత ఆమె ఖాతాలోకి పూర్తి స్థాయి పరిహారం అందింది. ఇప్పుడు కలెక్టర్ చెబుతున్నది ఏమిటంటే.. ఆమె పరిహారం కోసం దరఖాస్తు చేసిన తర్వాత, పూర్తి వివరాల కోసం 2016 ఆగస్టు 30న పోలీసు కమిషనర్‌ను కోరినట్టు చెబుతున్నారు. సెప్టెంబర్ 17న తమకు అందించిన నివేదిక ప్రకారం రూ.25వేల పరిహారం ఇచ్చామంటున్నారు. ఆ సాయం తనకు చాలదని అక్టోబర్ 10, 17న దరఖాస్తు చేసుకోవడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహా మేరకు మిగిలిన రూ.3.50 లక్షల పరిహారాన్ని మంజూరు చేశామన్నారు. అయితే ఇక్కడ సందేహించాల్సిందల్లా ఎందుకు రెండో అవకాశం తీసుకున్నారన్నదే. జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ అట్రాసిటీ కేసుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఈ పరిస్థితి నెలకొందనేది నిస్సందేహం. సాంఘిక సంక్షేమ శాఖ పంపిన సిఫార్సును కనీసం పరిశీలించకుండా సంతకం పెట్టేసి 25వేల రూపాయల పరిహారం అందించారు. బాధిత యువతి కోర్టును ఆశ్రయించడంతో పాటు ఒకటికి రెండు సార్లు అర్జీ చేసుకున్న తరువాతే పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహా తీసుకున్నారు. మరి ఆ సలహా ఏదో ముందే ఎందుకు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికప్పుడే జిల్లా విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామని చెబుతున్న కలెక్టర్‌కు ఇలాంటి కేసుల విషయంలో కనీస పరిజ్ఞానం లేకపోవడం శోచనీయం. కోర్టు వ్యాజ్యం కూడా నడుస్తోందని ఒప్పుకుంటున్న జిల్లా కలెక్టర్, పరిహారం మాత్రం ఎవరి ప్రమేయం లేకుండా తన దయతోనే బాధితులకు అందించినట్టు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారనేది నిస్సందేహం. బుకాయింపు ధోరణిలో కలెక్టర్ తన తప్పు లేదని చెప్పుకునేందుకు తంటాలు పడుతుండగా, కేసు ఏలాగూ నమోదైంది గనుక నిజాలు అవే తేలుతాయని బాధితురాలు ధీమా వ్యక్తం చేస్తోంది.

పవర్ లిఫ్టర్లు మృతి

(మొదటి పేజీ తరువాయి)

మాస్కోలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన సక్ శ్యామ్ యాదవ్ తీవ్రంగా గాయపడి చావు బతుకుల్లో ఉన్నాడు. మొత్తం ఆరుగురు అథ్లెట్లు, ఢిల్లీ నుంచి పానిపట్ కు కాంపాక్ట్ సెడాన్ స్విఫ్ట్ డిజైర్ లో బయలుదేరగా, అలీపూర్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతూ అదుపుతప్పిన కారు పలుమార్లు పల్టీలు కొట్టి, ఓ విద్యుత్ స్తంభాన్ని బలంగా తాకడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. అక్కడికి చేరుకున్న పోలీసులకు, కొన్ని మద్యం బాటిల్స్ కారులో కనిపించడంతో, పొగమంచుతో పాటు డ్రంకెన్ డ్రైవ్ వారి ప్రాణాలను తీసిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదంలో హరీశ్, టింకూ, సూరజ్ అనే అథ్లెట్లు మరణించగా, నాలుగో వ్యక్తిని గుర్తించాల్సి వుంది. గాయపడిన సక్ శ్యామ్ యాదవ్ తో పాటు మరో వ్యక్తిని షాలిమార్ బాగ్ లో ఉన్న మాక్స్ ఆసుపత్రికి తరలించారు.

కన్నవారిని కష్టపెడితే ప్రభుత్వ పథకాలు కట్


ఉమ్మడి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మరిన్ని ఫలాలు

జన్మభూమి-మాఊరు 6వ రోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూస్‌లీడర్, అమరావతి

"ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం కుటుంబాలు వేరుపడటం మంచిదికాదు. ఒకే ఇంట్లో ఉంటూ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల కోసం విడిపోవడం బాధాకరం. తల్లిదండ్రులను బాగా చూసుకునేవారికే సింగపూర్‌లో ఇళ్లు, ప్రభుత్వ లబ్ధి. అదేవిధంగా మనవద్ద కూడా ఉమ్మడి కుటుంబంగా ఉండేవారికే ప్రభుత్వ పథకాల ద్వారా అధిక లబ్ధి కలిగించే అంశం పరిశీలించాలని" ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఆదివారం తన నివాసం నుంచి జన్మభూమి-మా ఊరు 6వ రోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలిసివుంటే ప్రభుత్వం నుంచి మరిన్ని వీలైన మేళ్లు కలిగిస్తామనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. కుటుంబాల పరంగా కాకుండా కుటుంబ సభ్యుల పరంగా ఇకపై పండుగ కానుకలు ఇచ్చే అంశం పరిశీలించాలన్నారు. భారతదేశ కుటుంబ వ్యవస్థ ఎంతో విశిష్టమైనదంటూ, మన కుటుంబ వ్యవస్థ విధ్వంసం కాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మానవీయ విలువలను కోల్పోరాదని, మనిషి మనిషిగా జీవించాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ మనిషికి బానిసగా ఉండాలేగాని, మనిషి టెక్నాలజీకి బానిస కాకూడదని హితవు చెప్పారు. సమర్థంగా పనిచేసిన వారికి శాఖాపరంగా అవార్డులు ఇస్తామని, బాగా పనిచేసిన ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులను 11,12 తేదీలలో సత్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జన్మభూమి గ్రామ సభలు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు కూడా పరిష్కారమార్గం ఆలోచించేందుకు దోహదపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 6వరోజైన శనివారం జన్మభూమి నిర్వహణలో రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్,విశాఖ అర్బన్, విశాఖ రూరల్, కాకినాడ తదితర మండలాలు ముందున్నాయని ప్రశంసించారు. అదే విధంగా రామచంద్రాపురం, బుద్ధమఱ్ఱి, అన్నవరం, గుడివాడ,పెద్దాపురం, వినుకొండ,రంపచోడవరం, ఐ.పోలవరం తదితర గ్రామాలు ముందున్నాయని అన్నారు. చంద్రన్న బీమా పట్ల 70శాతం సంతృప్తి వ్యక్తమైందని, జన్మభూమి కమిటీల పనితీరుపై 63శాతం సంతృప్తి వచ్చిందని వెల్లడించారు. మొత్తంగా జన్మభూమి పట్ల ప్రజల్లో 93శాతం సంతృప్తి వ్యక్తం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. సాధికారమిత్రల పనితీరు 58శాతం బాగుందని వెల్లడైందంటూ దీనిని తమ పనితీరు ద్వారా మరింత పెంచుకోవాలన్నారు."సాధికారమిత్రల పనితీరు సంతృప్తి కరంగా ఉంది.పట్టణాలలో సాధికార మిత్ర వ్యవస్థ మరింత పటిష్టం చేయాలి. మహిళల్లో నాయకత్వం పెంచేందుకే సాధికారమిత్ర వ్యవస్థ"ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామసభల్లో ప్రసంగిస్తున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ప్రతిబింబిస్తోందని, భవిష్యత్ పట్ల అచంచల నమ్మకం కనిపిస్తోందని, వారిలో ఆ స్ఫూర్తిని మరింత పెంచాలన్నారు. ప్రతిరోజూ జన్మభూమి వైద్యశిబిరాలలో లక్షా 20వేల మంది చికిత్స పొందుతున్నారంటూ, వైద్య శిబిరాలను మరింత సమర్థంగా నిర్వహించాలని కోరారు. ప్రతి పేదవాడికి అత్యున్నత వైద్యం అందించాలని ఆకాంక్షించారు. పశువైద్య శిబిరాలలో 10లక్షల పశువులకు చికిత్స అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

జగమే మాయ!



సారు బాలయ్యబాబు లాగా డైలాగులు కొడుతున్నారు.. ఇప్పుడు లోనికి వెళ్లావో..తొడకొడతానంటారు..!

రూ.3వేల కోసం హత్య

(మొదటి పేజీ తరువాయి)

వరప్రసాద్ స్నేహి తుడిగా కలిసి మెలిసి ఉంటున్నారని తెలిపారు. మృతుడు ధనరాజు వద్ద కొంత సొమ్ము అప్పుగా తీసుకొన్నాడని తెలిపారు. సొమ్ముతీసుకున్న వరప్రసాద్‌ను మృతుడు ధనరాజు ఎన్నిసార్లు అడిగినా అప్పు తిరిగి ఇవ్వక పోవడంతో ఇద్దరి మధ్య తరచూ చిన్నపాటి గొడవలు జరిగేవని తెలిపారు. శనివారం రాత్రి వీరిద్దరి మధ్య మరో సారి గొడవ జరగడంతో తీసుకున్నది మూడువేలని, తనకు ఇచ్చింది రెండువేలే నని ఇద్దరూ గొడవలు పెట్టుకున్నారు. ఇంతలో ధనరాజును వరప్రసాద్ ప్రక్కనే ఉన్న కర్రతో బలంగా తలపై కొట్టడంతో ధనరాజు అక్కడి కక్కడే మృతి చెందాడు. జరిగి సంఘటనతో మల్కాపురం పోలీసులు నిందితుడు వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పేదప్రజలకు కంటిసమస్యలకు అనేక ఉచిత కార్యక్రమాలు నిర్వహించి 6వేలకు పైగా శస్త్రచికిత్సలు చేయించానని సాయిపూజ ఫౌండేషన్ ఛైర్మన్, 27వ వార్డు మాజీ కార్పోరేటర్ వాసపల్లి రవికుమార్ తెలిపారు. 27వ వార్డు కనకలదిబ్బలో ఆదివారం సాయిపూజ ఫౌండేషన్, శంకర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 500 మందివరకు వస్తారని, వీరందరికి ఉచిత పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, కళ్ళజోళ్ళు అందజేస్తామన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు మరిన్ని చేపడతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ డాక్టర్ లక్ష్మీ దీప్తి, క్యాంప్ కొ ఆర్డినేటర్ ఎం. అప్థాల్మిక్ అసిస్టెంట్ కలీమ్, అరుణ్ కుమార్, వార్డు నాయకులు కనకరాజు, అప్పారావు, నాగమణి, వార్డు కార్యదర్శి మహేష్, జక్కాన వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సీఎం పరామర్శ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఉదయం కృష్ణా జిల్లా సూరంపల్లి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురిని ముఖ్యమంత్రి పరామర్శించారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీనిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

క్రీడలకు ప్రోత్సాహం: చంద్రబాబు

న్యూస్‌లీడర్, అమరావతి

క్రీడాకారులకు ప్రపంచస్థాయి వనరులు, సౌకర్యాలను అమరావతిలో ఏర్పాటుచేస్తానని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో ఆదివారం ఉదయం జరిగిన మారథాన్-2018 కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రీడారంగంలో విజేతలుగా నిలిచిన తొమ్మిదేళ్ల నుంచి 63 ఏళ్ల వరకు ఉన్న పలువురికి చంద్రబాబు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ త్వరలో అమరావతిలో కామన్‌వెల్త్ గేమ్స్, జాతీయస్థాయి క్రీడలు, ఒలంపిక్స్ నిర్వహింపజేస్తామని చెప్పారు. పీవీ సింధు వంటి క్రీడాకారులు రాష్ట్రానికి గర్వకారణమంటూ కొనియాడారు. అటువంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని చిన్నారులు వృద్ధిలోకి రావాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

సత్య సివిల్ బిల్డింగ్ వర్క్స్
హౌస్ పెయింటింగ్, ప్లంబింగ్, పుట్టీ వర్క్, POP సీలింగ్, వుడ్ పాలిష్, న్యూ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ & రీమోడలింగ్ చేయబడును.
90524 63962

ఎగ్జిక్యూటివ్స్ కావలెను
ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు అతి తక్కువ వడ్డీకి ఫైనాన్స్ ఇవ్వబడును. మా ఆఫీసు నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
సంప్రదించు వేళలు :
మ. 2.30 నుంచి సా.6 గంల వరకు
96423 75306

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

31 వరకు ఇగ్నో ప్రవేశాలకు గడువు పెంపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇగ్నోలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 వరకు గడువు పొడిగించినట్టు ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలోని స్పెషల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ ఎస్.వి. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ, యూజీ, డిప్లమో, పీజీ డిప్లమో సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వుందని ఆయన తెలిపారు.

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం



5 కే రన్‌లో పాల్గొన్న మంత్రి అయ్యన్న, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, తదితరులు



రాష్ట్ర అభివృద్ధి కోసమే ఈ పరుగు
ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : పేదరికం లేని సమాజ స్థాపనే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ నియోజకవర్గం ఎం ఎల్ ఏ పి .గణబాబు అన్నారు. ఎన్ ఏ డి కొత్తరోడ్డు జంక్షన్ నుండి కంచరపాలెం మెట్టు వరకు ఆదివారం నిర్వహించిన అయిదో విడత జన్మభూమి- మా ఊరు 5 కే రన్ మారాథన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మారథాన్ రన్ నిర్వహిస్తున్నామని, మారథాన్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, వుడా విసి బసంత్ కుమార్ , జీవీఎంసీ కమిషనర్ తో కలిసి 5 కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. నగరవాసుల్లో ఆనందం, ఆరోగ్యం పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో గడిచిన మూడేళ్లలో అభివృద్ధి పనులు సాగాయన్నారు. జిల్లాలోని 1100 గ్రామాల్లో సుమారు 920 కిలోమీటర్ల సీసీ రహదారులు నిర్మించామని, 1300 కిలోమీటర్ల సీసీ రహదారులను నిర్మించేందుకు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి సిద్ధం చేసారని తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, తయారీ రంగాల ద్వారా 2019 నాటికి 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్టు పంచాయితీ రాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఇటీవల తెలిపారన్నారు. కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జన్మభూమి మాఊరు 5 విడతల సభల్లో అర్జీలు, ఇతర వినతుల మేరకు 15 లక్షల రేషన్ కార్డులు, 24 వేల పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ 4- కమిషనర్ రమణ మూర్తి , ఏసీపీ లంక అర్జున్ ఎయిర్పోర్ట్ జోన్ లా అండ్ ఆర్డర్ సీఐ ఎన్ .వి ప్రభాకర్ , ట్రాఫిక్ విభాగం సీఐ లు శ్రీనివాస్, కాంత రావు , 42 వార్డ్ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, కార్యదర్శి పూసపాటి బలభద్రరాజు, నగర కార్యదర్శి మండలపు వాసుదేవరావు చౌదరి, నరవ పైడిరాజు,43 వార్డు టీడీపీ అధ్యక్షుడు శరగడం రాజశేఖర్, సరగడం రంజిత్ కుమార్, శరతచంద్రన్ బాబు, పిళ్ళా రాంప్రసాద్ , బోగాది స్వామినాయుడు, నోడల్ ఆఫీసర్ వర్మ, ఒలంపియాన్ మాణిక్యాల రావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాజువాకలో...



గాజువాకలో నిర్వహించిన 5కె రన్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న పల్లా

గాజువాక, న్యూస్‌లీడర్: జీవీఎంసీ అధ్వర్యంలో ఆదివారం ఉదయం పాత గాజువాక కూడలి నుంచి 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డిఫెన్స్ అకాడమి విద్యార్థులతో పాటుగా మరిన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటుగా జెడ్సీ ఆర్ సోమన్నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువతను బాగసామ్యం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు ఆయన తెలిపారు. ఉదయాన్నే వాకింగ్, రన్నింగ్ చేయడం ద్వారా మంచి ఆరోగ్యంతో పాటుగా ఉల్లాసాన్ని పొందేందుకు చక్కని వేదికగా 5కె రన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివియంసి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫ్లాష్ మాబ్ చేస్తున్న యువతులు

అవగాహనతో క్యాన్సర్‌ను జయిద్దాం

బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్
బీచ్‌రోడ్డులో పింక్ రన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, క్యాన్సర్ రోగులకు సహాయం చేసేందుకు పింక్ రన్‌ను నిర్వహించినట్లు బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్ తెలిపారు. క్యాన్సర్ రోగులకు సాయం చేసేందుకు యునైటెడ్ సిస్టర్స్ ఫౌండేషన్, ఎరీనా ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బీచ్‌రోడ్డులో వైజాగ్ గోయింగ్ పింక్ పేరిట 10కె, 5కె, 3కె విభాగాల్లో పరుగును నిర్వహించారు. ఈ పింక్ రన్ కార్యక్రమాన్ని బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్, నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరపు ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిలింద్ సోమన్ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించిన ఈ పరుగు చాలా ప్రత్యేకమైందని తెలిపారు. దేశంలో రొమ్ము క్యాన్సర్ సమస్యతో బాధపడే వారి సంఖ్య అధికంగా వుందన్నారు. అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. వ్యాధిపై అవగాహన కలిగి నమ్మకంతో ముందడుగు వేస్తే ఎటువంటి వ్యాధినైనా దూరం చేయవచ్చునని చెప్పారు. ఏ వయసు వారికైనా, ఏ సమయంలోనైనా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం వల్ల వ్యాధిని పూర్తిగా నయంచేయవచ్చునని చెప్పారు. మన దేశంలో క్యాన్సర్ వ్యాధుల్లో ముఖ్యంగా మహిళలో వచ్చే రొమ్ము క్యాన్సర్‌దే ప్రథమ స్థానమన్నారు. మొదటి దశలోనే ఈ వ్యాధిన గుర్తించే మహిళల్లో అవగాహన కల్పించటమే లక్ష్యంగా తాము పింక్ రన్‌ను నిర్వహిస్తున్నావన్నారు. గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఈ పరుగు చాలా విజయవంతమైందని, మూడోసారి ఆర్కే బీచ్ లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మిలింద్ సోమన్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్ మాట్లాడుతూ ఆడవారికి మాత్రమే నిర్వహించే పింక్ రన్‌లో పాల్గొనడానికి ప్రతీ మహిళ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇదిలా వుండగా కేవలం మహిళల కోసం మాత్రమే నిర్వహించిన పింక్ పరుగులో పెద్ద సంఖ్యలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొంతమంది మహిళలు తమ చంటి పిల్లలను భుజాన వేసుకొని పరుగులో పాల్గొనడం విశేషం. పరుగు ప్రారంభానికి ముందు నిర్వహించిన జుంబా నృత్యంలో మహిళలంతా పాల్గొని ఫిట్‌నెస్ కసరత్తు నృత్యం చేస్తూ సందడి చేశారు. పరుగులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్ తల్లి ఉషా సోమన్, నిర్వాహకులు శిరీష, వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.





రన్ ప్రారంభిస్తున్న మిలింద్ సోమన్, ఏసీపీ ప్రభాకర్, డాక్టర్ మురళీ కృష్ణ, పాల్గొన్న యువతులు

నైన్‌స్టార్ పికిల్స్ ఇక మరింత రుచికరం



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మెర్కన్ ఇండియా వారి నైన్‌స్టార్ పికిల్స్ మరింత రుచికరమైన ప్రొడెక్ట్స్‌తో మార్కెట్లో వినియోగదారులను ఆకర్షిస్తాయని స్నేహగ్రూప్ చైర్మన్ డాక్టర్ కె. శివభాగ్యరావు అన్నారు. నగరంలో స్థానిక హోటల్లో ఆదివారం ఈ ప్రొడెక్ట్స్‌ను ఆయన లాంచ్‌చేశారు. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్స్, సి అండ్ ఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రుచికరమైన ఈ ప్రొడెక్ట్స్‌ను ప్రజల వద్దకు చేర్చాలన్నారు. తప్పకుండా విభిన్నరుచులు అందిస్తూ స్వచ్ఛమైన ఉత్పత్తులను ప్రజలు తప్పకుండా ఆదరిస్తారన్నారు. వేరుశనగలు,మినపప్పు, నువ్వుల నూనే, విభిన్న రకాల పికిల్స్‌ను ఆయన ఆవిష్కరించారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల మొట్టమొదటి సారిగా ఒక కేజీ గ్రౌనెట్స్‌ను విడుదల చేశామన్నారు. ఈ సమావేశంలో స్నేహా గ్రూప్ హెడ్ శ్రీనువాస్, మెర్కన్ ఇండియా హెడ్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత అడుగుజాడల్లో యువత నడవాలి



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న రవికుమార్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : జాతిపిత ఆశయాలు నేరవేర్చేవిధంగా మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్‌ను ప్రతి ఒక్కరు పాటించి తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని జాతీయ అవార్డు గ్రహీత ఆర్. రవికుమార్ అన్నారు. మహారాణిపేట పరిధి ప్రకృతి చికిత్సాలయం దరి ఆదివారం పూడిపోయిన మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తను, పూడికలు తీసి శుభ్రం చేశారు. సుమారు 30 అడుగుల పొడవుగల మురుగు కాల్వను శుభ్రం చేసి, మట్టిని, చెత్తను తొలగించామని రవికుమార్ పేర్కొన్నారు. బొట్టా వెంకన్న, శ్రీహరి, దేవి, తదితర వారి సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రం చేసుకుని వ్యాధుల భారీపడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. జాతిపిత అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు.

చిరస్మరణీయుడు శివ శంకర్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శరద్‌యాదవ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దివంగత కేంద్ర న్యాయశాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు పి.శివశంకర్ స్మారక ఉపన్యాస కార్యక్రమం ఆదివారం నగరంలోని వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగింది. దీనిలో భాగంగా "రాజ్యాంగ రక్షణ- ప్రజాస్వామ్య పరిరక్షణ" అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కేంద్ర మంత్రి, జనతాదళ్ నాయకులు శరదయాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కుల, మత, ఆర్థిక పరిస్థితులు అడ్డుకాబోవని శివశంకర్ నిరూపించా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయశాఖా మంత్రిగా పనిచేసిన భూమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేసిన శివశంకర్ దేశన్యాయ వ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారన్నారు. సాధారణ వ్యక్తిస్థాయి నుంచి కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగారని ఆయన జీవితం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండీఏ పూర్వ వైస్‌చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీ చింతామోహన్, శివశంకర్ సతీమణి డాక్టర్ పీ లక్ష్మీభాయి, ప్రొఫెసర్ కెఎస్ చలం, నేషనల్ ఫిషర్‌మెన్ అసోసియేషన్ ఛైర్మన్ రేవు బాబూరావు, కార్మిక నాయకుడు వీవీ రామారావు, వాణిజ్యపన్నుల అప్పిలేట్ ట్రిబ్యునల్ జాయింట్ కమిషనర్ టి శివశంకర్‌రావు, తదితరుల పాల్గొన్నారు.

మత్స్యకారులపై చులకన తగదు

11వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్ష

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులను చిన్నచూపు చూడటం తగదని మాజీ ఎమ్మెల్సీలు రేవు బాబురావు, రత్నకుమారి అన్నారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్ష ఆదివారం 12వ రోజుకు ఎమ్మెల్సీలు, ఆల్ ఫిస్సర్ మ్యాన్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి టి. నిస్సాల్ సంఘీభావం తెలియజేశారు. నేడు జరిగిన దీక్షలో వాడబలిజ, అక్కుపల్లి స్పందన సేవా సంఘం, విశాఖ జాతీయ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు విద్య, వైద్య, ఆర్థికంగా ఎంతగానో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చావలిసిన అవసరం వుందన్నారు.నీలకంఠం మాట్లాడుతూ అగ్రకులాలకు రిజర్వేషన్లు కల్పించి, తమకు మాత్రం ఇచ్చిన హామీను నీరుకార్చడమే కాకుండా తమపై చిన్నచూపు చూడటం తగదని హెచ్చరించారు. నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్ర సంపదపై ఆదారపడి వున్న మత్స్యకారులను ప్రభుత్వం పెద్దపీట వేయాలని అన్నారు. అనేక ప్రభుత్వాలు తమని ఓటు బ్యాంకు మాత్రంగానే చూస్తు మోసం చేస్తున్నాయని అన్నారు. తమ ఓర్పును చేతకానితనంగా చూస్తే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోలాగరువులు మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు బి. కొండబాబు, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, మూగి సూర్యనారాయణ, డి. రామకృష్ణ, మూగి రాముడు, కాకరలోవ వాడబలిజ అధ్యక్షుడు వారధి నారయణ, విశాఖ జాతీయ సంఘం అధ్యక్షుడు వాసపల్లి అక్కుపల్లి స్పందన సేవాసంఘం అధ్యక్షుడు ఎం. మోహన్‌రావు, మైలపిల్లి లక్ష్మణరావు, కెప్టెన్ రామారావు, ఎం. దాసు తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న నిసాల్

ఎఫ్ఆర్‌డిఐ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రొఫెసర్ నాగేశ్వర్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఎఫ్‌డిఆర్ఐ చట్టంతో మరోసారి బ్యాంకుల్లో డబ్బును బడా వ్యాపరాలకు కట్టబెట్టేందుకు కేంద్రప్రభుత్వం కుట్రపన్నుతున్నదని మాజీ ఎమ్మెల్సీ కె. నాగేశ్వరరావు ఆరోపించారు. సిఐటియు ఆధ్వర్యంలో వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ వ్యాపరుల కోసమే బ్యాంకుల సొమ్మును దారాదత్తం చేసేందుకు గతంలో పెద్దనోట్ల రద్దు, నేడు బేలింగ్ క్లాజ్ 52 తొలగిస్తూ మన దాచుకున్న డబ్బును నిర్వీరియం చేసేందుకు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేట్‌పరం చేసి ప్రజల ధనాన్ని కూడా కార్పోరేట్ శక్తులకు అందించేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. మోడీ నమ్మడం గొర్రె కసాయి వాడిని నమ్మినట్లేనని అన్నారు. పిల్లలు పెళ్ళిలు, చదువులు, రిటైర్ అయ్యే సొమ్ము తదితర అవసరాల కోసం దాచుకునే డబ్బును నరేంద్ర మోడీ తెచ్చిన ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించి అది చట్టంగా మారితే డిపాజిట్‌దార్లకు తీవ్ర నష్టమే నని అన్నారు. ఈ బిల్లు ప్రకారం బ్యాంకుల నుండి అప్పులు తీసుకున్న వాళ్ళు తిరిగి చెల్లించకపోతే దివాళా తీయకుండా బ్యాంకులను రక్షించేందుకు అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. చర్యలు దారుణంగా వున్నాయని తక్షణమే ఈ విధానం ఉపసంహరించుకునేందుకు ప్రతి ఒక్కరు పోరాడాల్సినవసరం వుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియూ నాయకులు ఆర్కేఎస్వీకుమార్, బి. జగన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్

ప్రభుత్వ రంగ బ్యాంకులను పటిష్టం చేయాలి



సంతకాలు సేకరిస్తున్న బ్యాంకు సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ రంగ బ్యాంకులను మరింత పటిష్టం చేయాలని బ్యాంకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (యూఎఫ్‌బీయూ) నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగ రక్షణకు, పటిష్టతకు స్వయంగా ప్రజలను కలిసి కోటి సంతకాలను సేకరించి, లోక్‌సభ స్పీకర్‌కు వినతిపత్రాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా బీచ్‌రోడ్డులోని సబ్‌మెరైన్, ఎంపీపీ రైతుబజారు వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూఎఫ్‌బీయూ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల మొండి బకాయిలు, నిరర్థక ఆస్తులు పెరగటం వల్ల బ్యాంకుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి వుందన్నారు. కార్పొరేట్ సంస్థల మొండిబకాయిలపై పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు సాంబశివరావు, ఆర్.వి.రవికుమార్, ఎ.యుగంధర్, పి.మంగపతి, ఆర్.వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో అడవివరం కోఆపరేటివ్ సొసైటీ



సమావేశంలో మాట్లాడుతున్న కర్రి స్వామి

సింహచలం, న్యూస్‌లీడర్ : సింహచలం ది అడవివరం కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 202 కోట్ల టర్న్ వర్‌తో అభివృద్ధి పథంలో ముందుందని అధ్యక్షుడు కర్రి స్వామి అన్నారు. ఈ రోజు సొసైటీ మహాజనసభ స్థానిక స్వామి కల్యాణమండపం వద్ద జరిగింది. సభలో అధ్యక్షుడు సొసైటీ ఆదాయ వ్యయాల వివరాలను సభ్యులకు వివరించారు. బంగారు రుణములపై ఒక శాతం వడ్డీ తగ్గిం చడానికి సభ్యుల అనుమతితో ఈ ఏడాది తీర్మానం ప్రవేశపెడతామని అన్నా రు . మార్ట్‌గేజ్ రుణాలను 3 లక్షల నుండి, 5 లక్షలకు పెంచే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రహ్లాదపురంలో సొంత భవనం నిర్మించనున్నామని, పెం దుర్తి, గోపాలపట్నంలలో , అరిలోవలో సొసైటీ శాఖలు ఏర్పాటు చేసి మరింతగా విస్తరిస్తామని అన్నారు . కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు , సభ్యులు అధికంగా పాల్గొన్నారు .

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం

ఐ.సప్తమి మ. 3:48 వరకు
హస్త రా.1:35 వరకు
వర్జ్యం ప.9:35 నుండి11:14 వరకు
దు.ము: మ.12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము: మ.2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ.7-52 నుండి 9-24 వరకు

అసంతృప్తి పెరుగుతోంది

ఈ దేశంలో కులం ఒక రాచపుండని పదే పదే నిరూపితమవుతున్నది. సమాజం ఆధునికతను సంతరించుకునే కొద్దీ క్రమేణా కనుమరుగవ్వాల్సిన కులం కమలనాథుల ఏలుబడిలో వేయి తలల విషనాగై బుసలుకొడుతున్నది. మొన్న మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాష్టీకం మరువక ముందే నిన్న గుజరాత్‌లో ఖాకీలు ఓ దళితునితో బూట్లు నాకించిన అమానవీయ సంఘటన బీజేపీ పాలనా తీరుకు అద్దం పడుతున్నది. "ఓ కులమా నీవెంతటి కసాయివే.." అంటారు డాక్టర్ అంబేద్కర్. ఎందుకంటే.. ఒకరికి అధికార మిచ్చి, సంపదలూ.. సౌభాగ్యమిచ్చి, సామాజిక హోదానిచ్చి అనేకులకు బానిస సంకెళ్లు వేసింది కులం. మనిషి నుండి మనిషిని చీల్చి ఒకనికి దైవత్వాన్నిచ్చి అనేకులకు మనిషి హోదానే నిషేధించింది కులం. కనుకనే ఈ కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించాలన్నారు అంబేద్కర్. కుల మతాలకతీతమైన లౌకిక వ్యవస్థను కలగన్నాడు. కుల వ్యవస్థను పెంచి పోషించే మనుధర్మాన్ని మట్టుబెట్టాలన్నాడు. కానీ ఆ మనుధర్మానికే పట్టం కట్టే కుట్రలు జరుగుతున్నాయి నేడు. ఒక వైపు ఓట్ల కోసం అంబేద్కర్ జపం చేస్తూనే, ఆయన నిలువెత్తు విగ్రహాలు ఆవిష్కరిస్తూనే, సామాజిక సమానత్వంతోనే బలమైన జాతి నిర్మాణం చేయవచ్చన్న ఆయన ఆశయాలకు నిలువునా తూట్లు పొడుస్తోంది హిందూత్వ పరివారం. ఇది ఆయనను అంగీకరించినట్టు నటిస్తూనే నిర్మూలించే కుట్ర అని మోడీ హయాంలో దేశంలో జరుగుతున్న సంఘటనలనేకం నిరూపిస్తున్నాయి. కేంద్రంలో తిరుగులేని ఆధిక్యంతో బీజేపీ అధికారాన్ని హస్తగతం చేసుకున్నది మొదలు దేశవ్యాపితంగా ఈ హిందూత్వ శక్తుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మైనారిటీలపై దాడులు దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి. మహారాష్ట్రలో దళితుల ఆత్మగౌరవ స్ఫూర్తికి ప్రతీకగా ప్రతిఏటా వేడుకగా జరుపుకునే శాంతియుత ప్రదర్శనపై సంఘ్‌పరివారం విరుచుకుపడి వీరంగ మాడిన ఘటన ఇంకా అట్టుడు కుతుండగానే ప్రధాని సొంతరాష్ట్రమైన గుజరాత్‌లో దళితుడైన హర్షద్ యాదవ్‌తో పోలీసులు బూట్లు నాకించిన ఘటన దేశాన్ని కలవరపెడుతు న్నది. ఇద్దరి మధ్య గొడవను ఆపడానికి ప్రయత్నించడమే అతని నేరమైంది. పైగా అతడు దళితుడు కావడం అంతకంటే నేరమైంది. ఈ కాషాయ మూకల పైత్యం ఖాకీలకూ ఎక్కిందేమో.. అతనిచే వరుసగా స్టేషన్లో ఉన్న ఖాకీలందరి కాళ్లు మొక్కించడమే గాక బూట్లు నాకించారు. ఇదేమి న్యాయం..? ఇది ఏ చట్టంలో ఉంది..!? ఇంత జరిగినా... ఈ ఘటనల పట్ల నిరసనలు వెల్లువెత్తుతున్నా బీజేపీ ప్రభుత్వాల్లో ఉలుకూ పలుకూ లేకపోవడం, ప్రత్యేకించి ప్రధాని యథాప్రకారం తన మౌనాన్నే ఆశ్రయించడం వారి ఉద్దేశాలను అర్థంగావిస్తోంది. గత మూడున్నరేండ్లుగా ఒక వైపు దళితులు, మరోవైపు ముస్లిం మైనారిటీలపై ఈ దాడులు, దుర్మార్గాలు నిత్యకృత్యమయ్యాయి. జాతీయ నేరగణాంక సంస్థ నివేదికలు దీనిని రుజువుచేస్తున్నాయి. ఈ వరుస ఉదంతాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండగా, ఈ ఉదంతాలపై కేంద్రం ఏనాడు నోరు విప్పకపోవడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రం స్పందించకపోవడంలోని అంతరార్థమేమిటి..? ఈ దేశంలో దళితులుగా పుట్టడమే నేరమా..? సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరి ప్రశ్నిస్తున్నట్టు దళితులు ఈ దేశంలో భాగం కాదా..? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులను భారతీయులుగా గుర్తించడం లేదా..!? అంబేద్కర్ చెప్పిన సమానత్వ స్ఫూర్తికి సంఘ్ పరివార్ వ్యతిరేకమా..? తిరిగి ఈ దేశాన్ని మధ్య యుగాలకు తీసుకెళతారా..? మనుధర్మాన్ని పునఃప్రతిష్టిస్తారా..? చారిత్రకంగా అణచివేయబడిన దళితుల్లో ఇప్పుడు పెరుగుతున్న చైతన్యం అందుకు అటంకం అని భావిస్తున్నారా..? అందుకే వ్యూహాత్మకంగా దళితులపై అణచివేత, విద్వేష ధోరణులను అవలంబిస్తున్నారా..? బీజేపీ ప్రభుత్వ తీరు ఈ అనుమానాలకు ఆస్కార మిస్తుండగా, జరుగుతున్న ఘటనలు వాటికి మరింత బలం చేకూరుస్తు న్నాయి. తాజా ఘటనలో హర్షద్ కులం గురించి అడిగి మరీ తాను దళితుడనని చెప్పిన వెంటనే క్షమాపణలు చెప్పించుకోవడం, చట్టవిరు ద్ధంగా కాళ్ళు మొక్కించుకోవడం, బూట్లు నాకించుకోవడం ఎంత అమానుషం..! ఇది ఎంతటి అమానుషమో, ఈ ఘటనపై నిరసనలు వెల్లువెత్తుతున్నా కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాల నుండి కనీస స్పందన లేకపోవడం అంతకంటే అమానుషం. ఈ అమానుషాలను ప్రజలు గమనిస్తున్నారు. వీటినే కాదు, తమ అధికారం కొనసాగింపునకు ప్రజల హృదయాలను గెలవలేక విద్వేషాలను రెచ్చగొట్టడం, ప్రజల్లో వైషమ్యాలను సృష్టించడంపైనే ఆధారపడుతున్న అధికార పరివారం తీరుతెన్నులను అర్థం చేసుకుంటున్నారు. ప్రజల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తి, నిరసనల్లో పాల్గొంటున్న తీరే ఇందుకు నిదర్శనం. ఇది ప్రజాగ్రహంగా మారకముందే ఏలికలు కండ్లు తెరవాలి.

సంక్షోభం దిశగా వైద్య విద్య



ఇటు వైద్య విద్యనూ, అటు వైద్యరంగాన్ని ప్రక్షాళన చేసి నిఖార్సయిన వ్యవస్థల రూపకల్పన కోసం ప్రామాణికమైన విధివిధానాలను రూపొందించా మంటూ తీసు కొచ్చిన జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లు చివరకు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు వెళ్లింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ ప్రారంభమైన సోమవారం రోజున దేశ వ్యాప్తంగా వైద్యులు 12 గంటల సమ్మెకు దిగారు. అటు సభలో సైతం అన్ని పక్షాల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫలితంగా బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపడానికి కేంద్రం అంగీకరించింది. దేశంలో ప్రపంచశ్రేణి వైద్య విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేస్తూ నీతిఆయోగ్ ఈ బిల్లు రూపకల్పనకు పూను కొంది. అయితే వైద్య రంగ నిపుణులు ఈ బిల్లు ముసాయిదా ఏడాదిక్రితం బయటి కొచ్చినప్పుడే పెదవి విరిచారు. వైద్య విద్య నియంత్రణ కోసం నెలకొల్పిన భార తీయ వైద్య మండలి (ఎంసీఐ)వల్ల ఆ రంగానికి ఎంత నష్టం జరి గిందో అందరికీ తెలుసు. వైద్య కళాశాలల గుర్తింపు మొదలుకొని అదనపు సీట్లు, అదనపు కోర్సుల మంజూరు వరకూ అన్ని విషయా ల్లోనూ ముడుపులు చేతులు మారతాయన్న అప ఖ్యాతిని ఆ సంస్థ మూటగట్టుకుంది.

2010లో ఆ సంస్థ అధ్యక్షుడిగా ఉన్న కేతన్ దేశాయ్ లంచం తీసుకుంటూ దొరికిన తర్వాత ఆయన చేసిన అక్రమాల చిట్టా బయటపడింది. అరత లేని సంస్థలకు అనుమ తులు మంజూరయ్యాయని, ప్రమాణాలు ఎంత తీసికట్టుగా ఉన్నా చూసీచూడనట్టు వదిలే శారని, ...వీటన్నిటికీ మూలం ముడుపుల్లో ఉన్నదని తేలింది. ఆ తర్వాత వచ్చినవారి వల్ల సైతం ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది. కనీసం తన జోక్యంతోనైనా పరిస్థితి చక్క బడవచ్చునని భావించి సర్వోన్నత న్యాయస్థానం రిటైరైన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రూపొందించిన విధానాలు సైతం బేఖాతరయ్యాయి. ప్రక్షాళన చేయడానికి అసాధ్యమయ్యేంతగా ఎంసీఐ నాశ నమైందని అందరికీ అనిపిస్తున్న తరుణంలో మెరుగైన ప్రత్యామ్నా యాన్ని రూపొం దించాలని కేంద్ర ప్రభుత్వం నీతిఆ యోగ్‌ను కోరింది.


అయితే ఎన్ఎంసీ బిల్లు ఉన్న పరిస్థితిని బాగు చేయడం మాట అటుంచి, దాన్ని మరింత భ్రష్టు పట్టించే ప్రమాదం ఉందని అందులోని అంశాలు గమనిస్తే అర్థమ వుతుంది. ఎంసీఐకి ఆ దుస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణం దాని పని విధానంలో పారదర్శకత లోపించడం. దాని స్థానంలో వచ్చే ఎన్ఎంసీ మెరుగ్గా ఉండాలంటే సహజంగానే పారదర్శకతకు ప్రాధాన్యత నీయాలి. కానీ బిల్లులో అందుకు సంబం ధించిన సూచనలేమీ లేవు. పైగా ఎన్ఎంసీలో ఉండే 25మంది సభ్యులను ప్రభుత్వమే నియమిస్తుంది. వైద్య రంగం లాంటి కీలకమైన రంగాన్ని సరిచేయడానికి ఎలాంటి చర్యల అవసరం ఉన్నదో ప్రభుత్వం సూచించడంలో తప్పులేదు. కానీ అంతిమంగా దాన్ని మెరుగుపరిచే బాధ్యతను ఆ రంగంలోని నిపుణులకే వదలాలి. అప్పుడే దానికి ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడుతుంది. పనితీరులో లోటుపాట్లున్నా, దేన్నయినా చూసీచూడ నట్టు వదిలేస్తున్న దాఖలాలు కనిపించినా సంస్థను జనం నిలదీస్తారు. సభ్యుల నియామకంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే రాజకీయ పలు కుబడి ఉన్నవారికే తప్ప అన్యులకు అందులో చోటుండదు. సర్కారు ప్రమేయం ఉన్నది గనుక పరిస్థితి ఇలాగే ఉంటుందన్న నిర్లిప్తత ఏర్పడుతుంది.

వైద్య రంగంలోని సంప్రదాయ, ఆధునిక వ్యవస్థల అనుసంధానం కోస మంటూ బిల్లులో పెట్టిన ప్రతిపాదనలు మరింత విడ్డూరంగా ఉన్నాయి. భిన్న వైద్య విధానాలను ఉపయోగిస్తే సత్వర ఫలితముంటుందని, రోగం నుంచి త్వరగా కోలుకోవడం వీలవుతుందని వాదించేవారున్నారు. కానీ అది ఎంతవరకూ ఆచరణ సాధ్యం? ఒక జబ్బును అల్లోపతి, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని వంటి వైద్య విధానాలు చూసే తీరు ఒకేలా ఉండదు. రోగికి స్వస్థత చేకూర్చడానికి అను సరించే ప్రక్రియలు కూడా ఈ వైద్య విధానాల్లో భిన్నంగా ఉంటాయి. ఒక బ్రిడ్జి కోర్సు ద్వారా ఆయుర్వేదం, హోమియో, యునాని వైద్యులకు ఆధునిక వైద్య విధా నంలో అవగాహన కల్పించి వారు కూడా మందుచీటీల్లో అల్లోపతి ఔషధాలు రాసేందుకు అనుమతించాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ విషయంలో సంప్ర దాయ వైద్య రంగ నిపుణులకు విధించే పరిమితులేమిటో, ఎలాంటి రోగాలకు సంబంధించి సంతవరకూ వారు మందుచీటీలు రాయవచ్చునో బిల్లు స్పష్టంగా చెప్పలేదు. అందుకు సంబంధించిన విధివిధా నాలను ఎన్ఎంసీ రూపొందిస్తుంది. దాని సంగతలా ఉంచి కేవలం ఆర్నెల్లో, ఏడాదో శ్రమపడి ఒక బ్రిడ్జి కోర్సు ద్వారా అవగాహన తెచ్చుకుంటే ఆధునిక వైద్య విధానాలను కూడా అనుసరించవచ్చునని లైసెన్స్ ఇస్తే అది దేనికి దారితీస్తుందో ప్రభుత్వం ఆలోచించినట్టు లేదు. నిర్దేశించిన పరిమితులకు ఎందరు కట్టుబడ తారు? వాటిని ఉల్లంఘిస్తే, ఏదైనా ముప్పు ఏర్ప డితే బాధ్యులెవరు?

ఒకపక్క ఎంబీబీఎస్ పూర్తయి వైద్య రంగంలో కొస్తున్నవారిలో తగినన్ని ప్రమాణాలుండటం లేదని భావించి అందుకోసం పట్టా ఇచ్చే ముందు వారికి మరో పరీక్ష పెట్టాలని ఆలోచిస్తూ... వేరే వైద్య విధానాల్లో చదివినవారిని నామమాత్రపు బ్రిడ్జి కోర్సుతో అనుమతించడం సరైందేనా? మన పల్లె సీమల్లో ఈనాటికీ కనీస వైద్య సదుపాయాలు లేవన్నది వాస్త వం. దాదాపు 30 కిలోమీటర్లు ప్రయాణిస్తే తప్ప చెప్పుకోదగ్గ ఆసుపత్రులు అందుబాటులో ఉండవు. చిన్న చిన్న వ్యాధులను నయం చేయడానికి సైతం ఎవరూ లేక నాటు వైద్యులను, చిట్కా వైద్యులను ఆశ్రయించి జనం దెబ్బతింటున్నారు.

కొన్ని సందర్భాల్లో ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రతి వెయ్యిమం దికీ ఒక డాక్టర్ ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిస్తోంది. కానీ మన దేశంలో 1,674మందికి ఒక డాక్టరున్నారు. మారుమూల ప్రాంతాల్లో చాలా చోట్ల వైద్యులే లేరు. ఈ స్థితిని చక్కదిద్దడం అవసరమని అందరూ అంగీకరిస్తారు. కానీ అందుకు ఎన్ఎంసీ బిల్లు సూచిస్తున్న విధానం పరిష్కారమో... ప్రమాదక రమో ఆలోచించాలి. వైద్య రంగాన్ని మరింత సంక్షో భంలోకి నెట్టే ఈ బిల్లును సంపూర్ణంగా మార్చాలి.

బుద్ధుడు సందేశాలు



అనుకున్నది దొరకాలంటే అన్వేషించాలి

నువ్వు బోధిసత్త్వుడివి. బుద్ధుడికి కాబోతున్నావు. లోకానికి జ్ఞానాన్ని ప్రసాదించడానికే నువ్వు జన్మించావు. నువ్వు జగద్గురువైన తథాగతుడివి. ధర్మ ప్రతిష్ఠాపనకే నువ్వు ఆవిర్భవించావు. నువ్వు సత్యానికి ప్రభువైన ధర్మరాజువి. నువ్వు భగవంతుడివి. లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించావు. సత్య పరిపూర్ణతను దాటి చెప్పు. నెత్తిమీద పిడుగుపడినా సత్య పథాన్ని వదలకు. ఆకర్షణలకు లొంగకు. సూర్యుడు అన్ని కాలాల్లోనూ తూర్పునుంచి పడమరకు ప్రయాణించినట్లే నువ్వు కూడా ఎన్నడూ దారి తప్పకు. ధర్మాన్ని వదలకు. నువ్వు బుద్ధుడివవుతావు. అన్వేషణ కొనసాగించు. వెదుకుతున్నది నీకు వశమవుతుంది. స్థిర చిత్తంతో లక్ష్య సాధన కోసం కృషి చేస్తే నీవు కోరుకున్నది లభిస్తుంది. జయం నిన్ను వరిస్తుంది. దేవతల, రుషుల ఆశీస్సులు నీకున్నాయి. దివ్యజ్యోతి నీకు దారి చూపుతుంది. దివ్యజ్ఞానం నిన్ను నడిపిస్తుంది. మా ప్రభువు మా గురువు అయిన బుద్ధుడివి నీవే అవుతావు. ప్రపంచానికి జ్ఞానోపదేశం చేసి మానవాళిని మృత్యువునుంచి రక్షిస్తావు," అని చెప్పి దేవదూత అదృశ్యమయ్యాడు. సిద్ధార్థుని హృదయం శాంతితో నిండిపోయింది. తనలో తాను ఇలా అనుకొన్నాడు: నా కళ్లు తెరుచుకొన్నాయి. కర్తవ్య సాధనకు నడుం బిగిస్తాను. సత్యాన్ని శోధిస్తాను. ప్రపంచంతో ఉన్న బంధనాలన్నిటిని తెగ్గొట్టి వేస్తాను. ఇంటినుంచి వెళ్లిపోయి ముక్తి మార్గాన్ని చూసుకొంటాను. బుద్ధుల మాటలు వృథాపోవు. వారి పలుకులలో అసత్యం ఉండదు. నేను బుద్ధుడనవుతాను. అలా తీర్మానించుకొన్న సిద్ధార్థుడు తన పడక గదికి తిరిగి వచ్చాడు. కడసారి వారిని చూసి సెలవు తీసుకోవాలనుకొన్నాడు. పసివాడిని చేతుల్లోకి తీసుకొని ఒకసారి ముద్దుపెట్టుకోవాలని చూసాడు. కాని తల్లి హస్తాలలో ఉన్న పిల్లవాడిని ఆమెకు మెలకువ రాకుండా తీసుకొనడం సాధ్యం కాలేదు. వాళ్లిద్దరినీ అలా చూస్తుండిపోయాడు.

దిన ఫలాలు

ఆదివారం -8-1-2018

మేషం: కుటుంబ సభ్యుల మనోభావాలు దెబ్బతినకుండా భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. పెట్టుబడుల వల్ల ఆర్థికంగా లబ్ధి పొందుతారు. కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

వృషభం: అదనపు సంపాదన దిశగా ఆలోచనలు సాగుతాయి. బంధువులు, స్నేహితుల నుంచి ఊహించని కాను కలు అందుతాయి. జీవితభాగస్వామితో సంతోషంగా గడుపుతారు.

మిథునం: సురక్షితమైన ప్రాజెక్టుల్లో పెట్టుబడుల అనుకూలిస్తాయి. ఇతరుల విజయాలను చూసి సంతోషిస్తారు. చుట్టూ ఉన్నవారి ప్రేమను పొందుతారు.ఎదుటివారిని ఆకర్షిస్తారు.

కర్కాటకం: కొత్త వెంచర్లు ప్రారంభించడానికి అనుకూలమైన రోజు. స్నేహితులతో సంతోషంగా గడుపుతారు. ప్రేమ వ్యవహారాలు సందిగ్ధంలో పడేస్తాయి.ఆందోళన కలిగిస్తుంది.

సింహం: హామీలు, వాగ్దానాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడినా ఖర్చులు పెరుగు తాయి. ఇతరుల్లో లోపాలను ఎత్తిచూపి విమర్శలకు గురవుతారు.

కన్య: ఆర్థిక లబ్ధి ఆలస్యమవుతుంది. క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. ప్రేమ వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. జీవిత భాగస్వామితో విభేదాలు.

తుల: ఖర్చులు పెరగడంతో పొదుపు చేయాలన్న సంకల్పం నెరవేరదు. వ్యక్తిగత వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. క్లిష్ట సమయంలో జీవిత భాగస్వామి తోడుగా ఉంటారు.

వృశ్చికం: అశ్రద్ధ వల్ల కొన్ని నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. ఆర్థిక సమస్యలు ఆందోళన కలిగిస్తాయి. జీవిత భాగస్వామితో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది.

ధనస్సు: పెట్టుబడులు, ప్రాజెక్టుల వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. ప్రేమికులకు అనుకూలమైన రోజు.

మకరం: ఇతరులక కోసం అతిగా ఖర్చుచేసే స్వభావం తగ్గించుకోవాలి. కుటుంబంలోకి కొత్త వ్యక్తి రాక సంతోషానికి కారణమవుతుంది. కొన్ని సంఘటనలు చికాకు కలిగిస్తాయి.

కుంభం: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గోవడంతో ప్రశాంతంగా ఉంటారు. మీ సంతోషానికి పిల్లలు కారణమవుతారు. కొందరు తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తారు.

మీనం: తొందరపాటు నిర్ణయాలు సమస్యలకు దారితీస్తాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అనుకూలిస్తాయి. పాత మిత్రులను కలుసుకుంటారు. పెద్దల ఆశీస్సులు లభిస్తాయి.

ఆరోగ్యం



కొవ్వును కరిగించే విటమిన్ ఇ ఆహారం..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం తప్పనిసరి అని అందరికీ తెలుసు. అయితే పోషకాల్లో కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫ్యాట్స్, మినరల్స్‌తోపాటు విటమిన్లు కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ క్రమంలోనే విటమిన్లన్నింటిలోనూ వేటికవే ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నా వాటిలో చెప్పుకోదగినది 'విటమిన్ ఇ'. ఇది లోపిస్తే అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. మరి మన శరీరానికి ఇ విటమిన్ ఏ విధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. 'విటమిన్ ఇ'కి కొవ్వును కరిగించే శక్తి ఉంది. ఊబకాయంతో బాధపడుతున్న వారు తరచూ విటమిన్ ఇ ఉన్న ఆహార పదార్థాలను తీసుకుంటే ఫలితం కనిపిస్తుంది.

2. యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను దూరం చేస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మతిమరుపు సమస్య ఉండదు. దృష్టి లోపం ఉన్నవారికి ఇ విటమిన్ ఆహారం చక్కగా పనిచేస్తుంది.

3. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తకణాల వృద్ధికి తోడ్పడుతుంది. నాళాల్లో రక్త ప్రసరణ సులువుగా జరుగుతుంది. మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు వచ్చే సమస్యలను నివారిస్తుంది.

4. పొడిచర్మం ఉన్నవారు విటమిన్ ఇ ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే వారి చర్మం మృదువుగా మారుతుంది. ప్రధానంగా వయస్సు పైబడుతున్న వారు ఈ ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

5. ఎదిగే చిన్నారులకు విటమిన్ ఇ ఉన్న ఆహారం కచ్చితంగా ఇవ్వాల్సిందేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరలు, పొద్దు తిరుగుడు, నట్స్, టమాట, గుమ్మడికాయ, చిలగడదుంప, రాక్ ఫిష్, బొప్పాయి, బ్రొకోలి, అవకాడో వంటి వాటిల్లో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది.

చరిత్రలో జనవరి 8



1642 : ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, ఖగోళిక శాస్త్రజ్ఞుడు మరియు తత్వవేత్త.గెలీలియో గెలీలి మరణం.(జ.1564)

1962 : లియోనార్డో డావిన్సీ అద్భుతసృష్టి 'మోనాలిసా' పెయింటింగ్‌ను అమెరికాలో తొలిసారి ప్రదర్శనకు పెట్టారు.

1975 : తెలుగు, తమిళ, హిందీ సినిమాలకు సంగీత దర్శకుడు హేరిస్ జైరాజ్ జననం.

1983 : ప్రసిద్ధిచెందిన తెలుగు సినిమా నటుడు తరుణ్ జననం.

1983 : తెలుగు చిత్రసీమలో ప్రముఖ నటుడు నందమూరి తారకరత్న జననం.

1987 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు నానా జోషి మరణం.(జ.1926)

1994 : కంచి కామకోటి పీఠము యొక్క జగద్గురు పరంపరలో 68వ వారు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి మరణం.(జ.1894)

1942 : మోటార్‌న్యూరాన్ వ్యాధితో అంగుళమైనా కదల లేని స్థితిలో ఉన్న ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, స్టీఫెన్ విలియం హాకింగ్ జననం. స్టీఫెన్ విలియం హాకింగ్ సుప్రసిద్ధ ఆంగ్లేయ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త. కనీసం కదలడానికి సహకరించని శరీరం, చక్రాల కుర్చీకి అతుక్కు పోయిన మనిషి, కనీసం మాట్లాడటానికీ కంప్యూటర్ సహాయం... ఇవి ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్‌ను గుర్తించడానికి ఆనవాళ్లు. మోతార్ న్యూరాన్ వ్యాధి శరీరాన్ని కబళిస్తున్నా... చేస్తున్న పనికి శరీరం సహకరించక పోయినా... కృష్ణ బిలాల పై ఆయ న పరిశోధనలు ఖగోళ శాస్త్రంలో ఎన్నో ప్రశ్నలకు సమాధానాన్ని చూపాయి. శాస్త్రవేత్తగానే కాక ఆయనపై ఆయనకున్న నమ్మకం, కలసిరాని విధిని తనకు అను కూలంగా మార్చుకునే తత్వం నేటి యువతకు ఆదర్శం. స్టీఫెన్ హాకింగ్ ఓ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త.
ఆయన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర ఆచార్యునిగా సేవలందిస్తున్నారు. 2009లో ఆ పోస్టు నుంచి వైదొల గనున్నారు. ప్రస్తుతం మనం హాకింగ్స్ రేడియేషన్ గా పిలుస్తున్న కృష్ణ బిలాల రేడియేషన్ ను ప్రతిపాదించింది స్టీఫెన్ హాకింగే... అప్పటికి ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త గెలిలియో మరణించి దాదాపు 300 సంవత్సరాలు అవుతోంది. అప్పుడే అంటే 1942 జనవరి 8వ తేదీన ఇంగ్లాండు లోని ఆక్స్ ఫర్డ్ లో స్టీఫెన్ హాకింగ్ జన్మిం చాడు. ఆయన తండ్రి వృత్తిరీత్యా లండన్ లో వైద్య శాస్త్ర పరిశోధకుడు. 1950లో ఆయన తండ్రి కుటుంబాన్ని మిల్ హిల్ ప్రాంతానికి మార్చాడు. తండ్రి స్టీఫెన్ ని అక్కడి సెయింట్ అల్బన్స్ పాఠశాలలో చేర్చాడు.

తిరుమల చరితామృతం

శ్రీనివాసుడు భక్తుల పక్షపాతి

ఆ విప్పిన బస్తా 'ప్రారబ్ధం' అనుకోవచ్చు. ఈ మధ్యనే బస్తా విప్పితే ఇంకా బస్తా అంతా అనుభవించాలి. వేల జన్మలలో. చాలా కాలం కింద విప్పితే మిగిలిన కొన్ని జన్మల్లో అనుభవించాలి. ఒక బస్తాలో కొన్ని వందల/వేల జన్మలకు సరిపడే కర్మఫలం ఉండవచ్చు. ప్రస్తుత జన్మలో పుట్టటం కర్మఫలం అనుభవించడానికే... ఖర్చు పెట్టడానికి తెచ్చిన కర్మఫలం ఈ జన్మలో ఖర్చు పెట్టే లోపల, కోట్ల జన్మలెత్తినా క్షయం చేయలేనంత కర్మఫలం మళ్లీ మూటలు కడతాడా జీవి.

శాస్త్రం ప్రకారం చాలా ధర్మిష్టి, నిష్పాపరుడు, సాత్వికుడు, భగవద్భక్తుడు - సర్వ సమర్పణ బుద్ధి కలవాడైనా ఆ జీవి ప్రతిరోజూ కనీసం పది జన్మలెత్తినా ఖర్చు పెట్టలేనంత కర్మఫలం సంపాదించి మూటలు కడతాడట. సామాన్యులం -మన సంగతి చెప్పనక్కరలేదు. ఇలా అయితే జన్మలనెత్తి కర్మఫలం అనుభవించి క్షయం చేయడం మన శక్తికి మించిన పని. భగవంతుని అనుగ్రహంతోనే ఇది సాధ్యం. భగవంతుని మహత్త్వజ్ఞా నంతో సర్వసమర్పణ చేసి, దాసోహబుద్ధితో కర్మచేస్తే, ఏదో ఒక నాటికి భగవదనుగ్రహం తప్పక కలుగుతుంది. అనుగ్రహంతో సంచిత/ఆగాములు పోతాయి ఇది శాస్త్రం. తిరుమల కొండమీద సాక్షాత్తూ మోక్షానిచ్చే వాసుదేవ నారాయణుడే శ్రీనివాసునిగా నిల్చుని ఉన్నాడు. వచ్చి దర్శనం చేసుకొన్నవారికి లేదా తను దర్శనమిచ్చిన వారికి పాప ప్రకాక్షళన చేస్తానని సంకల్పం చేసి బ్రహ్మదేవునికి మాటిచ్చాడు. కలియుగాంతం వరకూ తిరుమలలో స్వామి వుండేది భక్తులను అనుగ్రహించి వారి పాపాలను ప్రక్షాళన చేయడానికే. పాపకర్మలుంటేనే గదా దుఃఖం. దుఃఖం లేకుండా వుండాలంటే పాపాలు పోవాలి.

యాత్ర చేయాల్సింది భక్తితో. చేసిన పాపాలకు పశ్చాత్తాపంతో గోవిందనామ స్మరణ చేస్తూ కొండకు రావాలి. మనం భగవంతుని, ఎంత సేపు చూశామన్నది, మనం ఎంత భగవంతుని హుండీలో వేశామన్నది కాదు ముఖ్యం. ఎంతటి భక్తితో వేశాం, ఎంతటి ఆర్తితో దర్శనం చేసుకొన్నాం! చేసిన పాపాలకు పశ్చాత్తాపం ఉందా? ప్రాయశ్చిత్తం చేసుకుందామనే యాత్ర చేస్తున్నామా? - అన్నది ముఖ్యంగా.



అనవసర ఆలోచనలతో, అంతులేని కోరికలతో, భగంవంతుని ముందు లక్షలు ఖర్చు పెట్టి, గంటసేపు కూర్చుని అభిషేకం చూసినంత మాత్రాన అతను గొప్ప భక్తుడైపోతాడనీ, లఘు దర్శనంలో గుంపులో తోయబడి, ఒక్క కనురెప్ప పాటు కాలం మాత్రమే దూరంనుంచి భగవంతుని చూసిన భక్తుని కన్నా అతను గొప్ప అన్నీ అనుకోవడం పొరపాటు. ఇక్కడ మనం భగవంతుని చూశామన్న దానికంటే భగవంతుని కరుణా దృష్టి మనపై పడిందా అన్నది ముఖ్యం.

ఒక్కక్షణం భగవంతుని దృష్టి మనపై పడితే చాలు, సర్వపాపనాశనం కావడానికి. ఆ శక్తి భగవంతుని దృష్టికి వుంది. ఇది అర్థం చేసుకోవాలంటే తొండమానుడు, కుమ్మరి భీమల జీవితాలే నిదర్శనం. అదివరకే చెప్పుకొన్నాం, ఆలయం కట్టించి బ్రహ్మోత్సవాలు, ఇతర సేవలు ఆరంభించి ఎన్నో వాహనాలు, నైవేద్యాలు ఏర్పాటు చేసి, స్వయంగా శ్రీనివాసుడికి ప్రతిరోజూ బంగారుపూలతో అర్చన చేసే తొండమాను చక్రవర్తి కన్నా, తన గుడిసెలో మట్టిపూలతో, ఆర్తితో, భక్తితో అర్చన చేసే కురువరపునంబి కుమ్మరదాసుడైన భీముని భక్తికి భగవంతుడు ప్రాధాన్యం ఇచ్చి, భీమునికి వెంటనే మోక్షాన్నిచ్చి చక్రవర్తికి 'నీకీ జన్మలో మోక్షం లేద'న్నాడు. " నీ కర్మ వచ్చే జన్మలో పూర్తవుతుంది. వచ్చే జన్మలోనే నీకు మోక్షం. అదీ సాయుజ్యం కాదు, సారూప్యమే"నని చెప్పాడు భగవంతుడు. ఈసంఘటన జాగ్రత్తగా అర్థం చేసుకుంటే శ్రీనివాసుడు ఎవరి పక్షమో తెలుస్తోంది. ధనవంతుని పక్షమా/ పేదవాని పక్షమా? రెండూ కాదన్నది అర్థమవుతుంది. భక్తుని పక్షం, ఎవరు భక్తి కలిగి వుంటే వారి పక్షం.

ఈ శాస్త్ర సూక్ష్మం తెలుసుకొంటే తిరుమలలో ఎలా దర్శనం అయింది అన్న బాధ ఉండదు. వచ్చిన చిక్కల్లా దర్శనంతోనే. ఈ మధ్య కాలంలో లక్షలలో జనం రోజూ వస్తూండటంతో సావకాశంగా భగవంతుని సన్నిధానంలో నిలబడి తృప్తిగా చూసే అవకాశం లేకుండాపోయింది. మనకి అవకాశం లేదనే బాధకన్నా కొందరికి అటువంటి అవకాశం వుందన్న బాధ ఎక్కువ. ఎవ్వరికీ లేకపోతే చిక్కే లేదు. అందరికీ కులశేఖర పడి దాకా వెళ్లి స్వామి వారి దగ్గరగా కొంచెంసేపు స్తిమితంగా నిలబడి, వీలైతే కూర్చొని దర్శనం చేసుకోవాలని ఉంటుంది. కాని ఈ రోజుల్లో జయ విజయుల్ని దాటి బంగారు వాకిలి గుండా లోపలికి వెళ్లి కులశేఖరపడి దగ్గర వుండి దర్శనం చేసుకునే భాగ్యం చాలా కొద్దిమందికే.

సంచలన వార్తాపత్రిక
లీడర్
జాతీయం/ అంతర్జాతీయం

విశాఖపట్నం
సోమవారం 8-1-2018

చైనా వ్యూహం అమెరికా పసిగట్టింది

దిల్లీ:

అమెరికా మాదిరిగా చైనా కూడా అంతర్జాతీయంగా కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లో నావికాస్థావరాలను పెంచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు దినపత్రిక సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ఒక కథనంలో పేర్కొంది. ఇప్పటికే ఆఫ్రికాలో ఖండంలోని జిబౌటి దేశంలో నిర్మించిన తరహాలోనే పాకిస్థాన్‌లోనూ ఒక నావికా స్థావరాన్ని ఏర్పాటుచేసుకునే యోచనలో చైనా ఉన్నట్లు సమాచారం. దీనికోసం పాక్‌లోని గ్వాదర్ నౌకాశ్రయం సమీప ప్రాంతాన్ని ఎంచుకున్నారు. "అన్ని రకాలుగా గ్వాదర్ నౌకాశ్రయం మిలటరీ దళాలకు వ్యూహాత్మకంగా అనుకూలమైన ప్రాంతం. ఇప్పటికీ అక్కడ యుద్ధ నౌకలకు సంబంధించి ఎలాంటి ప్రత్యేక పనులు చేపట్టకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు" సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వివరించింది. "వాణిజ్య నౌకలకు, యుద్ధ నౌకలకు వేర్వేరు కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా సదుపాయాలుంటేనే అన్ని రకాలుగా అనుకూలిస్తుందని" బీజింగ్ మిలటరీ నిపుణుడు జౌ చెన్మింగ్ పేర్కొన్నారు. విదేశాల్లో నావిక స్థావరాలను ఏర్పాటుచేసుకోవడాన్ని చైనా ఇటీవలే చేపట్టింది. 2017, జులైలో ఆఫ్రికా ఖండపు కొమ్ముగా పిలిచే జిబౌటిలోని తీరప్రాంతంలో తొలి నావికా



స్థావరాన్ని నెలకొల్పింది. దీని ద్వారా తమ మిలటరీ బలగాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకోవాలని చైనా భావిస్తోంది. ముఖ్యంగా సోమాలియా, యెమన్ దేశాల్లో చెలరేగుతున్న ఉగ్రవాదంపై కన్నేసి ఉంచవచ్చని వచ్చని చైనా ప్రకటించడం విశేషం. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ డైలీ కూడా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పేందుకు చైనా తన నావిక స్థావరాలను పెంచుకుంటుందని పేర్కొంది. ఇదిలా ఉండగా చైనా పాకిస్థాన్‌లో నావికా స్థావరాన్ని ఏర్పాటుచేసుకుంటున్నట్లు అమెరికాకు చెందిన ఓ వెబ్‌సైట్ ముందే పసిగట్టి చెప్పింది. ఇరాన్ సరిహద్దుగా గ్వాదర్‌కు సమీపంలో జివానీ ద్వీపకల్పంలో ఈ స్థావరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. చైనా-పాక్ ఆర్థిక నడవా ప్రాజెక్టుకు సమీపంలోనే ఈ స్థావరాన్ని నెలకొల్పనుండటం గమనార్హం.

రోజుకు 100 విమానాలు రద్దు

దిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు వెయ్యి విమాన సర్వీసులను రద్దు చేయనుంది. ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు నోటీసులు అందాయి. జనవరి 18 నుంచి 26 వరకు రోజూ గంట 45 నిమిషాల పాటు ఎటువంటి విమాన సేవలు ఉండబోవు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విమాన సేవలను నడపొద్దని నోటీస్ టు ఎయిర్‌మెన్(ఎన్‌వోటీఏఎం) ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా సమయాల్లో వెళ్లాల్సిన విమాన సర్వీసులు రద్దు కానున్నాయి. ఏటా గణతంత్ర దినోత్సవం సమయంలో విమానాలను రీషెడ్యూల్ చేయడం జరుగుతుంది. కానీ, ఈ ఏడాది మాత్రం విమాన సర్వీసులను రద్దు చేశారు. ఏటా రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఆరు రోజులు మాత్రమే ఇలా విమాన సేవలకు అంతరాయం ఏర్పడేది. కానీ ఈ ఏడాది దాన్ని తొమ్మిది రోజులకు పెంచారు.రిపబ్లిక్ డే క్లోజర్ పీరియడ్‌గా దీన్ని పిలుస్తారు. స్వదేశీ విమానాలు ఆయా సమయాల్లో ఉన్న విమానాలను రద్దు చేసుకోవాల్సిందిగా ఎన్‌వోటీఏఎం ఆదేశాలు జారీ చేసింది. ఇక అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఆ సమయంలో నడిచే విమానాలను రీషెడ్యూల్ చేశాయి. ఇలా విమాన సేవలను రద్దు చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కోవాల్సి వస్తుందని విమానయాన సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. రిపబ్లిక్ డే క్లోజర్ పీరియడ్ కారణంగా రోజుకు వంద విమానాల వరకు రద్దు కానున్నాయి.ఇప్పటికే పొగమంచు కారణంగా దిల్లీ విమానాశ్రయంలో గత వారం నుంచి పలు విమాన సేవలు రద్దవుతున్నాయి. దీనిపై విమాన సంస్థలతో చర్చించేందుకు దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(డీఐఏఎల్) సోమవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది.

అధికారిక ప్రకటనలు ఆ తర్వాతే !

రజనీ రాజకీయ ప్రవేశంపై ప్రకటన చేసిన అభిమాన సంగం • పార్టీ ప్రకటించే వరకు ఎలాంటి నిర్ణయాలు ఉండవట

చెన్నై: రజనీకాంత్ రాజకీయ ప్రవేశంపై అధికారిక ప్రకటనలు, ఇతర అంశాలు పార్టీ ప్రకటించిన తర్వాతే వెల్లడవుతాయని అఖిల భారత రజనీ అభిమానుల సంఘం నిర్వాహకుడు పీఎం సుధాకర్ పేర్కొన్నారు.

ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమాల నిర్వహణ, టీవీ ఛానళ్లలో చర్చలకు ఇప్పటివరకు ప్రతినిధులు ఎవరినీ నియమించలేదని స్పష్టం చేశారు. అఖిల భారత రజనీ అభిమానుల సంఘం, రజనీ మక్కల్ మండ్రంకు అలాంటి అధికారం లేదని తెలిపారు. ఇదే సమయంలో 'రజనీకాంత్ రసికర్ మండ్రం' అని మద్దతుదారుల నమోదుకు ఇటీవల ప్రారంభించిన యాప్ పేరును తాజాగా 'రజనీ మక్కల్ మండ్రం'గా మార్చు చేశారు. మరోవైపు రజనీ రాజకీయ ప్రవేశ ప్రకటన వెలువడిన నేపథ్యంలో అభిమానులు పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఇందులో భాగంగా ఆదివారం 'కిడా వెట్టు విరుందు' (మేకలను బలిచ్చి విందు)ఏర్పాట్లు చేసుకున్నారు. ఆనందంలో ఇలా మేకలను బలివ్వడం సరికాదని, దాన్ని ఆపాలని కోరుతూ పెటా సంస్థ ట్విట్టర్ ద్వారా రజనీకాంత్‌కు విన్నవించింది.

'రజనీ మక్కల్ మండ్రం' లోగో
ரஜினி மக்கள் மன்றம்
Rajini Makkal Mandram

చెరువులో ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతు

ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలం భోగాపురం వద్ద చెరువులోకి ఈతకు దిగిన నలుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. ఆదివారం సెలవు రోజు కావడంతో నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు సరదాగా ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. అయితే వారి జాడ తెలియట్లేదని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు చెరువు వద్దకు వెళ్ళి పరిశీలించారు.చెరువు గట్టుపై



రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన పుస్తకాలు, బట్టల బ్యాగులు ఉండటాన్ని గుర్తించారు. ఈతకు దిగి గల్లంతైన విద్యార్థులు ఏలూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులేనని అనుమానిస్తున్నారు. చెరువులో గజ ఈతగాళ్లతను దింపి వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కళాశాలలో కూడా వీరి వివరాల కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పిల్లల జోలికెళ్తే మరణ శిక్షే!

నైనిటాల్ : చిన్నారులపై దాష్టీకాలకు పాల్పడే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని.. ఈ మేరకు గట్టి చట్టాలు చేయాలని గతంలో సుప్రీం కోర్టు కేంద్రానికి పలు మార్లు సూచించింది. కానీ, శిక్షా స్మృతిలోని లోటుపాట్లు.. మానవ హక్కుల సంఘం అభ్యంతరాలతో అది కార్య రూపం దాల్చలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ హైకోర్టు బెంచ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. చిన్నారులపై మృగవాంఛ తీర్చుకునే వారికి మరణ శిక్ష తప్ప మరొక ప్రస్తావన ఉండ కూడదని అభిప్రాయపడింది. "పిల్లలపై ఇలాంటి అఘాయిత్యాలు ఈ మధ్య కాలంలో గణనీయంగా పెరిగిపోతున్నాయ్. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన సమయం వచ్చింది. మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే వారికి మరణ శిక్షే సరి.

అందుకోసం అవసరమైన చట్టాలు చెయ్యండి అని జస్టిస్ రాజీవ్ శర్మ, అలోక్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి సూచించింది. 2016లో ఎనిమిదేళ్ల చిన్నారిని ఓ వ్యక్తి అత్యాచారం



చేసి కిరాతకంగా హతమార్చాడు. ఆ కేసులో దిగువ న్యాయస్థానం అతనికి మరణ శిక్ష విధించింది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. శుక్రవారం దీనిపై హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టగా.. పై వ్యాఖ్యలు చేసింది. కాగా, జాతీయ నేర పరిశోధన రికార్డులను ప్రస్తావించిన బెంచ్.. భారత్‌లో ఇలాంటి నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయని చెప్పింది.

2014లో 489, 2015లో 635, 2016లో 676 కేసులు నమోదు అయ్యాయని పేర్కొంటూ ఈ అంశ తీవ్రతను తెలియజేసింది.

బీరుతో స్నానం చేయాలా ?

భారత క్రికెటర్లకు దక్షిణాఫ్రికాలో చేదు అనుభవం

కేప్‌టౌన్ :

దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఆడుతున్న భారత జట్టును నీటి కష్టాలు ఇబ్బందులు పెడుతున్నాయి. ప్రస్తుతం కేప్‌టౌన్‌లో అత్యంత దారుణ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. నగరంలో నీటికొరత తీవ్రంగా ఉంది. దీంతో భారత క్రికెటర్లు వినియోగించే



నీటిపై అధికారులు ఆంక్షలు విధించారు. షవర్ కింద రెండు నిమిషాలు మాత్రమే స్నానం చేయాలని క్రికెటర్లకు అధికారులు స్పష్టం చేశారు. అలాగే టబ్ బాత్‌ను పూర్తిగా నిషేధించారు. ప్రస్తుతం కేప్‌టౌన్‌లో ఉష్ణోగత చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రతలనుంచి ఉపశమనం పొందేందుకు తాగే నీటిపైనా అధికారులు ఆంక్షలు విధించారు. 'తాగేందుకు కావలసిన స్థాయిలో నీరు ఇవ్వలేం.. కానీ ఎంత కావాలన్నా బీరు అందిస్తాం. ఒక వాటర్ బాటిల్ బదులు.. 10 బీర్లు ఇస్తామ'ని అధికారులు చెప్పడంతో.. షాక్ తినడం క్రికెటర్ల వంతైంది. ఇదిలావుంటే.. పిచ్‌క్యూరింగ్, గ్రౌండ్ సిబ్బంది అవసరాల కోసం రోజుకు 87 లీటర్ల నీటిని మాత్రమే అధికారులు సరఫరా చేస్తున్నారు. పిచ్‌పై పచ్చికను కాపాడేందుకు కూడా ఈ నీరు సరిపోదని క్యూరేటర్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అవుట్ ఫీల్డ్ పూర్తిగా పొడిబారి పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉందని క్యూరేటర్ అన్నారు.

జగన్‌ను కలిసిన రాజీవ్ గాంధీ




విశాఖపట్నం,న్యూస్‌లీడర్: మూడు వేల కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీచిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కల్లూరు వద్ద కలిసారు. ఆయనతో కలిసి యాత్రలో పాల్గొన్నారు.ఈ విషయమై రాజీవ్ గాంధీ మాట్లాడుతూ జగన్ చేపడుతున్న పాదయాత్రకు జనం బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జగన్ కూడా ప్రజా సమస్యలను సవివరంగా వింటూ ఉత్తర క్షణంలో వాటి పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందిస్తున్నారని చెప్పారు.

'అజ్ఞాతవాసి'కి ప్రత్యేక అనుమతి

అమరావతి:

పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన 'అజ్ఞాతవాసి' సినిమా ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 10 నుంచి 17 వరకు రోజూ రాత్రి 1 గంట నుంచి ఉదయం 10 గంటల వరకు ప్రత్యేక ప్రదర్శనలు వేసుకొనేందుకు అనుమతులిచ్చారు.



ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శన



యానాం: తూర్పుగోదావరి జిల్లా సమీపంలోని కేంద్రపాలిత ప్రాంతం యానాంలో 19వ ఫల, పుష్ప ప్రదర్శన శనివారం ఘనంగా ప్రారంభమైంది. 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకోనుంది. పెరటి మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తేవడానికి యానాం వ్యవసాయశాఖ ప్రారంభించిన ప్రదర్శనను ఈ ఏడాది విభిన్నంగా తీర్చిదిద్దారు. 35వేల పూలమొక్కల నడుమ తమిళనాడులోని కడలూరుకు చెందిన పూల అలంకరణ కళాకారులు కార్తీక్ బృందం బెంగళూరు చామంతులతో ప్రత్యేకంగా తయారుచేసిన వీణ, 300 కిలోలు ద్రాక్ష పండ్లతో... కాడెద్దులతో రైతన్న, డైనోసార్ అమరికల వంటివి ఆకట్టుకున్నాయి. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.శివశంకరమురుగన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి ప్రారంభించారు.

అమరావతి మారథాన్‌కు ఆదరణ




అమరావతి:

విజయవాడలో ఆదివారం ఉదయం నిర్వహించిన అమరావతి మారథాన్‌లో వేలాది మంది ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీ కాంతం, నగర మున్సిపల్ కమిషనర్, పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్ ఈ పరుగును ప్రారంభించారు. హాఫ్ మారథాన్, 5కే రన్, 10కే రన్ విభాగాల్లో పరుగు నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ఉండవల్లిలోని మంతెన ఆశ్రమం వరకు పరుగు సాగింది. నగరవాసుల్లో ఆనందం, ఆరోగ్యం పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి ఉమా తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని కలెక్టర్, కమిషనర్ తెలిపారు. అమరావతి మారథాన్‌లో సినీ తారలు గౌరి ముంజల్, శాన్వి శ్రీవాస్తవ పాల్గొని సందడి చేశారు. ఇక్కడి ప్రజల ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు.

పండగకు బస్సులు లేనట్టేనా ?

చెన్నై: కోర్టు ఆదేశించినా పట్టువీడలేదు. మంత్రి నోటీసులు జారీచేసినా ఖాతరు చేయలేదు. పైగా జాక్టో, జియోల సంఘీభావంతో రవాణాశాఖ ఉద్యోగ సంఘాల ఉద్యమం మరింత బలపడే దిశగా సాగుతోంది. ఆదివారం నాటికి సమ్మె నాలుగోరోజుకు చేరుకుంది. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో జనం తీవ్రఅవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల తాత్కాలిక డ్రైవర్లను పెట్టి బస్సులు నడిపించేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇప్పటి వరకు సమ్మె వల్ల ప్రభుత్వానికి రూ.40 కోట్ల రాబడి ఆగిపోయింది. డిమాండ్లు పరిష్కారం కాకుంటే సంక్రాంతి(పొంగల్) వరకూ ఆందోళన



కొనసాగించాలని సిబ్బంది భావిస్తున్నారు. పొంగల్ సందర్భంగా నడుపాలనుకున్న 12వేల ప్రత్యేక బస్సుల్లో సీట్ల రిజర్వేషన్ కూడా పూర్తయిన నేపథ్యంలో అధికారుల గుండెల్లో రైళ్లుపరుగెడుతున్నాయి.


8న ప్రదీప్‌కు కౌన్సిలింగ్



హైదరాబాద్:

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుబడి, తప్పించుకు తిరుగుతున్న ప్రముఖ యాంకర్ మాచి రాజు ప్రదీప్ సోమవారం బేగంపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్‌కు హాజరుకానున్నారు. ఈ మేరకు ట్రాఫిక్ డీసీపీ చౌహాన్‌కు ప్రదీప్ సమాచారం అందించారు.డిసెంబర్ 31న అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రదీప్ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కౌన్సెలింగ్‌కు హాజరుకాకపోవడంతో పోలీసులు కేపీహెచ్‌బీలోని ఆయన కార్యాలయం తోపాటు మణికొండలోని నివాసంలో నోటీసులు అందించేందుకు యత్నించి అందుబాటులో లేకపోవడంతో వెనక్కి వచ్చారు. దీంతో ప్రదీప్ పరారీలో ఉన్నట్లు ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఇది తెలుసుకున్న ప్రదీప్ శుక్రవారం వీడియో ద్వారా తాను కౌన్సెలింగ్‌కు హాజరుకాబోతున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం తల్లి లేదా భార్యను కౌన్సెలింగ్‌కు తీసుకురావాల్సి ఉంటుంది. పెళ్లి కాలేదు కాబట్టి తల్లిని తీసుకొని రావాలని నిబంధనలను పోలీసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా కారు అద్దాలకు బ్లాక్‌ఫిలిం ఏర్పాటు చేసుకున్న ఘటనలోనూ ప్రదీప్‌పై పోలీసులు జరిమానా విధించేందుకు సిద్ధమవుతున్నారు.

మద్యం మత్తులో స్కూటీని ఢీకొట్టిన కారు డ్రైవరు



హైదరాబాద్:

హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నం.10లో ఆదివారం తెల్లవారు జామున ఓ కారు బీభత్సం సృష్టించింది. పంజాగుట్టకు చెందిన విష్ణువర్ధన్ అనే వ్యక్తి తప్పతాగిన మైకంలో అతివేగంతో కారు నడుపుతూ స్కూటీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్కూటీ నడుపుతున్న శ్రీనగర్ కాలనీకి చెందిన మస్తానీ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మస్తానీ తన స్నేహితురాళ్లను స్కూటీపై ఇంటికి తీసుకెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్కూటీ వెనక సీట్లో కూర్చొన్న అనూష, ప్రియ అనే యువతులు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం తాగి కారు నడిపిన విష్ణువర్థన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా



సూర్యాపేట: జిల్లాలోని చివ్వెంల మండలం దురాజపల్లి సమీపంలో తెల్లబండ కాలనీ వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. విజయవాడ డిపోకు చెందిన ఏపీ16 జెడ్ 0151 నంబర్ బస్సు శనివారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరింది. సూర్యాపేట జిల్లాలో బస్సు ప్రమాదానికి గురయ్యింది. ఆ సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంలో 15మందికి స్వల్పగాయాలు, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆకట్టుకున్న స్టంట్ షో



కాకినాడ:

కేటీఎం ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన స్టంట్ షో ఆహుతులను ఊపిరిబిగపట్టేలా చేసింది. ప్రొఫెషనల్ స్టంట్ రైడర్స్‌తో నిర్వహించిన స్టంట్ షో ఆకట్టుకుంది. కేటీఎం డ్యూక్ బైక్‌లతో అద్భుతమైన స్టంట్స్ చేశారు. బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రెసిడెంట్ అమిత్ నంది మాట్లాడుతూ వినియోగదారులకు ఉత్తేజకరమైన సాహస అనుభూతులను అందించటమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో ప్రొఫెషనల్ స్టంట్స్‌ని ప్రతి ప్రధాన నగరంలో నిర్వహిస్తామన్నారు. కేటీఎం అనేది ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం బ్రాండ్ అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ స్టంట్ షోని సూరత్, రాజ్‌కోట్, అహ్మదాబాద్, కాంచీపురం తదితర నగరాల్లో నిర్వహించడం జరిగిందన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
విశాఖపట్నం సిటీ
సోమవారం 8-1-2018

26 నుంచి చెస్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లాలో గ్రామీణ ప్రాంత చదరంగం ఆటగాళ్లు తమ ఫిడే రేటింగ్‌ను పెంచేందుకు అవకాశం కల్పించే ఉద్దేశంతో జిల్లా చదరంగం సంఘం ప్రత్యే టోర్నీ ఈ నెల 26నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆసంఘం కార్యదర్శి సీహెచ్ . రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఆటగాళ్లు పూర్తి వివరాలకు 73864 70646 నెంబర్‌కు సంప్రదించ వలసిందిగా ఆయన కోరారు

సామాజిక సేవలో ప్రధమ ముందంజ

మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:వ్యాపార దృక్పదంతోనే కార్పొరేట్ ఆసుపత్రులు పనిచేస్తున్న తరుణంలో వైద్యసేవలతోపాటు సామాజికసేవలు చేయడంలోనూ ప్రధమ ఆసుపత్రి ప్రధమమే నని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ప్రధమ ఆసుపత్రిలో కేంద్రప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యపధకాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలుచేపడుతున్నా యన్నారు. ఉద్యోగుల ఆరోగ్యదృష్ట్యా ఉచితవైద్యంకోసం హెల్త్ కార్డులు చంజూరుచేయడం జరిగిందన్నారు.అత్యాదునిక వైద్యాన్ని క్యాష్‌లెస్‌గా చేయంచుకోవడానికి ప్రదమ ఆసుపత్రి అనుకూలమైందన్నారు.గర్భిణీలకు ప్రత్యేక పథకంతో అతితక్కువ ధరకే వైద్యంచేయడం అభినందనీయమన్నా రు.ఉద్యోగస్తులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండీ పూసర్ల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో పాటు,పెన్షనర్లు కూడా సీజీహెచ్ఎస్ కార్డుద్వారా క్యాష్‌లెస్ వైద్యానికి అర్హులేనన్నారు. ఈహెచ్ ఎస్,ఎన్‌టీపీసీ "వైద్య సేవ, డి ఎంఈ,దబ్ల్యూజె ఎస్,ఎఆర్,హెచ "పీసీఎల్ వంటి అన్ని ప్రముఖకంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ వున్నవారం దరికీ క్యాష్‌లెస్ వైద్యం ప్రదమ ఆసుపత్రిలో అందుబాటులో వుందన్నారు. ప్రదమ ఆసుపత్రిలో వైద్యసేవలతో పాటు ప్రతిఒక్కరికీ బాగ స్వామ్యం వుండేలా తక్కువ మొత్తంలో షేర్లు అందుబాటులో వుంచామన్నారు.ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. పూర్తివివరాలకు ఆసుపత్రిలో సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెలగపూడి రామ కృష్ణబాబు, కలక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్న పాత్రుడు

బూత్ కమిటీలు బలోపేతం చేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్

భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సంఘం కార్యదర్శి రవీంద్ర రాజు విచ్చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ దేశంలో 78 శాతం ప్రజలలోకి విస్తరించింది. అవినీతి రహిత, ఉగ్రవాద రహిత భారత దేశం కోసం కృషి చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచారన్నారు.. అలాగే పోలింగ్ బూత్ కమిటీలో మహిళలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోలింగ్ బూత్ కమిటీలు నరేంద్ర మోడీ, అమిత్ షా మానస పుత్రికలుగా అభివర్ణించారు. పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేసి ప్రతి నాలుగు నుంచి ఐదు పోలింగ్ బూత్‌కు శక్తి కేంద్రాలు వెయ్యడం ద్వారా పార్టీని విశాఖ నగరంలో బలోపేతం చేయవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజల క్షేమ సమాచారాలు తెలుసుకొని ప్రతి పోలింగ్ బూత్‌లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చెయ్యాలి అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కమిటీ, శక్తి కేంద్రాలు కీలకపాత్ర వహిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రకాష్ రెడ్డి , నరేంద్ర ప్రకాష్ , మళ్ల వెంకటరావు నగర ప్రధాన కార్యదర్శి అప్పల కొండ యాదవ్, సురేష్ సోమయాజులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్ర రాజు

రహదారి భద్రతపై అవగాహన అవసరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రహదారి భద్రతపై అవగా హన కలిగి ఉండడం ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత అని స్టీల్ ప్లాంట్ డెప్యూటీ జనరల్ మేనేజర్ కె. సంజీవరావు అన్నారు. స్టీల్ ప్లాంట్ బాలాచెరువు గేటు వద్ద శనివారం ఉక్కు సెంట్రల్ సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రహదారి భద్రత అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లడుతూ నేటి కాలంలో అందరూ తమ తమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యి, రహదారి భద్రతను విస్మరిస్తున్నారన్నారు. దీనివల్ల ప్రమాదానికి గురైనవారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో తరచు రోడ్డు ప్రమాదాలు జరగడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, కార్లు నడపేవారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని సూచించారు. గుర్తింపు యూనియన్ నేత బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉక్కు సెంట్రల్ సేఫ్టీ కమిటీ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిం చడం అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో భద్రతా అధికారులు పి. కృష్ణమూర్తి, సేఫ్టీ కమిటీ సభ్యులు గంగవరం గోపి, టి.వి. ప్రభాకర్ , బొట్టా గురుమూర్తి, బి. వరహాలు తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్‌డేల్' లో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సంక్రాంతి వేడుకల్లో భాగంగా స్థానిక గ్రీన్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్లో పతంగుల పండు గను ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరయ్యి, వేడుకలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమాల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పుష్పలతోను, రంగవల్లులతోను అలం కరించి పూరి గుడిశెలకు మామిడి తోరణాలు కట్టి, పల్లె టూరి వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ సుంకరి సురేంద్ర మాటాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు వివిధ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు నిర్వహించిన దాండియా నృత్యం, కోలాటం కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.

శ్రీచక్రపుర పీఠంలో ఫిబ్రవరి 5న మహాయజ్ఞం

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లా శ్రీచక్రపుర పీఠంలో జరిగే మహాయజ్ఞంలో మెగాస్టార్ చిరంజీవి అభిమా నులంతా పాల్గొనాలని అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు పిలుపు నిచ్చారు. ఎచ్చెర్ల మండలం కుమరయ్యపేట దేవి ఆశ్రమం లో జరిగిన అఖిల భారత చిరంజీవి యువత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమాలను నిర్వహించడం సామాన్యుకు సాధ్యం కాదని, అమ్మ వారి అనుగ్రహంతోనే మహాయజ్ఞం జరుగుతోందని తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి జరిగే ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమా నులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించడానికి బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష పండితుడు ఎల్ లక్ష్మణరావు, టి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు ఏ వెంకటేశ్వరరావు, మాధవరావు, కొండలరావు, మాధవ్, పీతల గోవింద్, వైశ్యరాజు మోహన్, నరసిం హం, లక్ష్మణ్, శివప్రసాద్, పి నవీన్, కిరణ్, గౌతమ్, నాని, ఎస్ రవి, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



నివేదితకు ఏయూ డాక్టరేట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్ధిని, డాక్టర్ వీఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకు రాలు టీఎంఏ నివేదితకు ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వృక్ష శాస్త్ర విభాగ ఆదార్యులు డాక్టర్ పి. బల రామస్వామి యాదవ్ పర్యవేక్షణలో శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులు వాడే "కలపేతర అటవీ ఉత్పత్తులపై(ఎన్టీఎఫ్ పీఎస్) ఆమె పరిశోధన చేశారు. గిరిజనులకు అడవులు,అటవీ ఉత్పత్తులతో వారి దైనందిన జీవితాల్లో అవినాభావ సంభందాలు కలదని తెలిపారు.ఈ ఉత్పత్తులను గిరిజనులు ఔషధాలుగా, ఆహారంగా, నారలుగా, కొన్ని ఉత్పత్తులను సేకరిం చడం, వాటి తయారీలో వారి యొక్క నైపుణ్యాలను , ఏఏ ఉత్పత్తుల నుంచి వారు తమ జీవన ప్రమాణాలను పెంపొందించు కున్నారో ఆమె పరిశోధనలో తెలియచేశారు. ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు తన కార్యాలయంలో ఆమెకు డాక్టరేట్ పట్టాను అందచేసి అభినందించారు. డాక్టర్ నివేదిత తన యొక్క పరిశోధనాంశాలను విశిష్ట పరిశోధనా పత్రికలలో ప్రచురించారు.





పాండురంగపురంలో బొమ్మన బ్రదర్స్ తమ నూతన శాఖను ప్రారంభించారు. బొమ్మన సత్యరాజ్‌కుమార్ దంపతులచే ప్రారంభించబడిన ఈ షోరూమ్‌లో రూ.500ల నుంచి రూ.15వేల వరకు విలువ గల వస్త్రాలు లభిస్తాయని ఆయన తెలిపారు. **- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.**

ఘనంగా చైతన్య క్రీడోత్సవాలు

పెందుర్తి, న్యూస్‌లీడర్ : పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో అంతర పాఠశాలల క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వెస్ట్‌జోన్ క్రైం సీఐ సూర్యనారాయణ, పెందుర్తి ఎస్ఐ. జీడీబాబు, శ్రీచైతన్య పాఠశాలల ప్రాంతీయ ఇన్‌చార్జి వై. ఆశిబాబు, ప్రిన్సిపాల్ ఉషా పాల్గొని జాతీయ పత కం ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సూర్యనారాయణ మాట్లాడు తూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవశ్యకమన్నా రు. ముందుగా అతిధులు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం విద్యార్థులు టార్చిరిలే నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పెందుర్తి, ఎన్ఏడీ, శాఖలకు చెందిన విద్యార్థు లు వివిధ క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.



సంక్రాంతి తెలుగు సాంప్రాదాయలకు చిహ్నం

స్వాతిప్రమోటర్స్ అధినేత కృష్ణారెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కృష్ణారెడ్డి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం అబిద్ నగర్ లో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గులు పోటీలకు ముఖ్య అతిధిగా స్వాతీ ప్రమోటర్స్ చైర్మన్ స్వాతీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలుగు వారందరికీ చాలా ముఖ్యమైన పండగ సంక్రాంతి పండుగని ప్రతి ఒక్కరు మన తెలుగు సంప్రదాయలను మరువుకూడదని సూచించారు. అనంతరం ముగ్గులు పోటీల్లో పాల్గొన్న విజేతలగా నిలిచిన సత్య ప్రత్యూష, ఎం హర్షితా, సంధ్యలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ కోయి దాల మురళి, అధిక సంఖ్య మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



గాయపడిన సన్యాసిని పరామర్శిస్తున్న భీశెట్టి బాబ్జీ

విజయనగరం, న్యూస్‌లీడర్: కుమార్తెపై అత్యాచారాన్ని అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన చుక్కా సన్యాసిని జిల్లా యంత్రాంగం వెంటనే ఆదుకోవాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సన్యాసిని బాబ్జీ కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం, గొట్లాం హరిజన వాడలో ఇటీవల మూగ బాలిక చుక్కా ఎర్రమ్మపై కొందరు లైంగిక దాడికి ప్రయత్నించగా ఆమె తండ్రి సన్యాసి అడ్డుకున్నారని, ఈ సందర్భంగా ఆయనకు గాయాలయ్యి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. దోషులను శిక్షించి, బాధితుడికి న్యాయం చేయాలని ఆయన డిమాండు చేశారు. ఇటీవల జిల్లాలో ఈ తరహా నేరాలు పెరుగుతన్నాయని బాబ్జీ చెప్పా, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు త్వరలో లేఖ రాస్తామని పేర్కొన్నారు.

అచ్యుతాపురంలో సీపీఎం వినూత్నర్యాలీ

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్

ఎర్రబారిన అచ్యుతాపురం సీపీఎం విశాఖ జిల్లా 22వ మహాసభల సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు.. పెద్ద ఎత్తున యువత, మహిళలు, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు. గిరిజన ధింసా నృత్యాలు, కోలాటాలు, తీన్మార్, డప్పులు దరువులతో అచ్యుతాపురంలోని ప్రభుత్వ హైస్కూల్ నుండి జంక్షన్ మీదుగా ఎస్ బిహెచ్ వరకు భారీ ర్యాలీ జరిగింది. ఎస్ఇజెడ్‌లో కార్మికులకు కనీస వేత నాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదించారు. ప్రతి ఒక్కరు ఎర్రజెండాలను చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు. సీపీఎం ర్యాలీకి తీర ప్రాంత మత్స్యకారులు సాంప్రదాయ మత్స్య వలలు, తెడ్డు, సంచిలను, మహిళలు చేపల తట్టలను నెత్తిన పెట్టుకుని పాల్గొన్నారు. గీతకార్మికుల తమ సాంప్రదాయ వృత్తి పరకరాలను వివిధ వినూత్నంగా పాల్గొని చూపరులను ఆకర్షించారు.సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు డా॥ కె.హేమలత రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు,సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, డివిజన్ కన్వీనర్ రొంగలి రాము ప్రసంగించారు. వేదికపై జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, కర్రి అప్పారావు, బుద్ద రంగారావు, చొడిపల్లి అప్పారావు, కె.సోమునాయుడు, కొవిరి అప్పలరాజు, ఎ. బాలకృష్ణ, డి.వెంకన్న రొంగలి రాము పాల్గొన్నారు.



అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలి : సీపీఐ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అత్యాచారానికి గురైన అరకు మండలం లోతేరు గ్రామానికి చెందిన గిరిజన మూగ బాలికకు న్యాయం చేయాలంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), ఐద్వా, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సిపి యోగానంద్‌కు పోలీస్ కమిషనరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దువ్వాడ సెజ్‌లోని హెచ్‌బిఎల్ కంపెనీలో తోట పని చేస్తున్న బాధితురాలిపై బస్సు డ్రైవర్ విశ్వనాధం వారం రోజుల కిందట అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. ఈ విషయాన్ని బయ టకు రాకుండా చేసుందుకు అటు కంపెనీ, ఇటు సెజ్ యాజమాన్యం అడ్డదార్లు తొక్కాయని తెలిపారు. బాధితురాలికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియో అందజే యాలన్నారు. పాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఆర్ఎన్ మాధవి, నాయకులు వేణు, సంతోషం, ఎన్‌పిఆర్‌డి నగర అధ్యక్షులు పాల వెంకయ్య, గిరిజన సంఘం నాయకులు పృధ్వీ, విజయ్ పాల్గొన్నారు.

సమకాలీన తరానికి సరికొత్త ఇన్‌స్పిట్స్



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వినోదంతో పాటు లైవ్ డిజిటల్ మీడియాతో బ్రాండ్ విలువలను నాణ్యమైన రీతిలో వినియోగదారులకు బ్రాండ్స్‌లను చేరువుచేసేందుకు జొన్నవిత్తుల సాయికృష్ణ అఖిల్, ఫరూఖ్ షఫ్లీ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని స్వాతి ప్రమోటర్స్ అధినేత కృష్ణారెడ్డి అన్నారు. వుడా చిల్డ్రన్ థియేటర్‌లో ఇన్ స్పిట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వైజాగ్ కమెడియన్స్‌కు చెందిన మానిక్ మెహతా, యూట్యూబ్ ఫేమ్ బిస్కట్ సందీప్ వారి కామెడీతో ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. హైదారబాద్‌కు చెందిన క్యాఫిసీయా మ్యూజిక్ బ్యాండ్ ఫ్యూజన్ మిక్స్‌డ్ క్లాసికల్ పాటలతో ఆహూతు లను అలరించారు. ప్రముఖ సంస్థలైన వైభవ్ జ్యూయలర్స్, కంకటాల, స్వాతి ప్రమోటర్స్, కీస్ హోటల్, అర్నవ్ ట్రావెల్స్ సహకారం అందించారని నిర్వాహకుడు తెలిపారు.

జన్మభూమితో కలిసొచ్చింది శూన్యం



విలేకర్లుతో మాట్లాడుతున్న హేమసుందరరాజు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం పార్టీ తరుపున సంక్షేమ పథకాల గూర్చి ప్రచారం చేసేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఉపయోగించు కుంటున్నారని వైఎస్సార్‌సిపి మండల కన్వీనర్ సంపతిరావు హేమసుందరరాజు ఆరోపించారు. ఆయన వైకాపా పార్టీ కార్యాలయంలో విలేకర్లుతో మాట్లా డుతూ జన్మభూమి - మా ఊరు కార్య క్రమం ప్రభుత్వ కార్య క్రమ మా,పార్టీ కార్యక్రమమా అని వైసీపీ అన్నారు. ఈ కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒరిగిం దేమిలేదన్నారు. గడిచిన జన్మభూమి సభల్లో వచ్చిన సమస్యలను ఎంత వరకు పరిష్కరించారన్న విషయం గమనిస్తే ఫలితం శూన్యమన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరులో అర్హులకు మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, దుబ్బ వెంకటరావు, దుబ్బ సింహాచలం ఉన్నారు.

ఎలమంచిలిలో జన్మభూమి బహిష్కరణ



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : గత నాలుగు విడతులుగా జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులకు, సమస్యలకు పరిష్కారం లభించలేదని అందుకే ప్రాధాన్యత లేని అధికార పక్షంకు అనుకూలంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమిని బహిష్కరిస్తున్నామని మండలంలో గల యలమంచిలి సర్పంచ్ కవిటి అమ్మలమ్మ, ఉప సర్పంచ్ హనుమంతు గోవిందరావులు తెలిపారు. మండలం, యలమంచిలి పంచాయతీలో తహశీల్ధార్ వాన శివబ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో వారు బహిష్కరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ అభివృద్ధి పట్ల అధికార తెలుగుదేశంపార్టీ వివక్ష చూపుతుందని దానిని విడనా డాలని అధికారులను కోరారు. అనంతరం తర్లిపేట పంచాయ తీలో తహాశీల్ధార్ బృందం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురికి పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాం తి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీని వాసరావు, ఎం. రాంకుమార్ తదితరులు ఉన్నారు. చిన్నబమ్మిడి పంచాయతీ గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి జే. అనురాధ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సభలో విద్యార్థులు మరుగుదొడ్ల అవస్యకతపై ప్రదర్శించిన లఘునాటిక నృత్యాలు అలరించాయి. ఈ గ్రామ సభకు ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, సర్పంచ్ చల్ల జయలక్ష్మి, పైల అవిటయ్య, దమయంతి, జవహారు బాలల ఆరోగ్య రక్ష కో-ఆర్డినేటరు డాక్టరు మెండ ప్రవీణ్ , పౌర సరఫరాల డీటి బి.రాజు, అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల సౌలభ్యమే ధ్యేయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు నగరాల్లో ఇంటర్నెట్ బ్రాడ్ బ్యాండ్ ప్లాన్‌లను అప్ గ్రేడ్ చేసినట్లు ఏసీటీ ఫైబర్ నెట్ సీఈఓ బాల మల్లాది తెలిపారు. వైజాగ్, విజయవాడ, ఏలూరు, గుంటూరు నగరాల్లో ఇప్పటికే ఇంటర్నెట్ వేగ పరిమితిని పెంచటం జరిగిందన్నారు. కొత్తగా అప్ గ్రేడ్ చేసిన ప్లాన్‌లు జనవరి 2వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పటికే సేవలు పొందుతున్న వినియోగదారులకు ఏటువంటి అదనపు ఖర్చు లేకుండా ఈ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక ప్లాన్‌లను తీసుకునేవారు కోసం అదనపు ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగిం చుకోవాలి అని కోరారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : జన్మభూమి- మాఊరు సభల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలని స్థానిక ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి అన్నారు. ఆమె విలేకర్లుతో మాట్లాడుతూ కోటబొమ్మాళి మండలం తిలారు, సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం, మర్రిపాడు, టెక్కలి మండలం నర్సింగపల్లి, నందిగాం మండలం పెద్దతామరాపల్లి పంచాయ తీల్లో పశువైద్యశిబిరాలు ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిమ్మాడలో పశువైద్యశిభిరం ఏర్పాటు చేశామని దీనికి ప్రజలనుంచి భాగా స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, ఎంపీటీసీ వి. కామేశ్వరరావు, పశువైద్యాధికారి డాక్టర్ ఎ. రాంకుమార్, వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



పశువులకు మందులు వేస్తున్న విజయలక్ష్మి

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం
విశాఖపట్నం
సోమవారం 8-1-2018

లోకం రూపొందించిన ఉన్నత వ్యక్తిత్వాలను తెరచి చూస్తే, ఎన్నో సందర్భాల్లో సంతోషం కన్నా విషాదమే ఎక్కువ నేర్పిందనీ, సంపద కన్నా పేదరికమే ఎక్కువ పాఠాలు నేర్పిందనీ, ప్రశంసల కన్నా ఎదురయ్యే దెబ్బలే వారిలోని అగ్నిని బహిర్గతం చేశాయని తెలుస్తుందని చెప్పేందుకు నేను సాహసిస్తాను..

- స్వామి వివేకానంద



తొలి తెలుగు "బావా" కవులు!

(తిరుపతి వేంకట కవుల పాండవోద్యోగ విజయాల నూరేళ్ల పండుగ సందర్భంగా)

1925కు గానీ, నండూరి వారి ఎంకి ఇంకా "నీతోటే ఉంటాను నాయుడు బావా" అనలేదు. తెలుగు సినిమాల్లో, బావా మరదల్ల పాటలు ఇంకో మూడు నాలుగు దశాబ్దాలు పోతే కానీ తెలుగు దేశాన్ని చుట్టుముట్టవు. అయితే జానపదుల పాటల్లో, ఈ "బావా!" శబ్దం సుపరిచితమే. దీన్ని తొలిసారిగా నాటక పద్య రచనలో వాడి, తెలుగు ప్రాంతాలను చుట్టుముట్టిన ప్రతిభావంతులు తిరుపతి వెంకట కవులు. ఇద్దరూ స్నేహితులే. బంధువులు కారు, కానీ సాహిత్య ఏక శరీరంగా, కానీ పద్యంగా, హృద్యమైన నాటకంగా, నిగారింపు గల వచనంగా, నూరు రచనలకు పైగా అందించి, తెలుగు సాహిత్య సేవలో కీర్తి స్తంభాలుగా మిగిలారు. వారు రాసిన పాండవ పరమైన భారత నాటక ధార, ఆరు నాటకాలుగా సాహిత్యంలో ప్రసిద్ధం. 1910 -1917 మధ్య రాసిన ఈ నాటక ధారకు ప్రస్తుతం శతవత్సర సందర్భం. సాంస్కృతికంగా వీటిలో రెండు నాటకాలు మనం చూసాము అవే, పాండవ ఉద్యోగము, పాండవ విజయము, వీటినే, కలిపి పాండవోద్యోగవిజయాలు అంటూన్నాము.

మొదట వేల ఏళ్ల కిందట వ్యాసుడు, తరువాత క్రీ.శ పదో శతాబ్దం నడిమిలో నన్నయ మొదలు పెట్టగా, తిక్కన, ఎఱ్ఱన నిర్వహించిన తెనుగు భారతం, తిరిగి పోతన పద్యాల్లో సంక్షిప్త సుందరంగా పరిమళించగా, , ఈ రచనలు చదివి పండితులు వినిపిస్తే, దేశ ప్రజలు విన్నారు 19వ శతాబ్దం మొదలు వరకూ. కారణం, చదువులు లేవు, చదువుకునేందుకు అచ్చు లో పుస్తకాలు లేవు. ఆరోజుల్లో, ఒక యాభై గ్రామాలకు ఒక్క భారత ప్రతి ఉంటే, అలాగే, రామాయణం, కానీ భాగవతం కానీ ఉంటే, అవి ఆనాటి



సమాజంలో అపూర్వ సంపద కింద లెక్క. వీటికి చోటు పూజా మందిరం లోనే. అదీ తెలుగు సాహిత్య ప్రాచీన నిధులను, పూర్వీకులు కాపాడుకుని, తాటాకు ప్రతులుగా భద్రపరచి, పల్లెల్లో ప్రజకు పురాణ పఠనంగా వినిపించిన పండిత సమాజం సజీవంగాఉండగా, ఇదంతా తీవ్ర పరిమితుల్లో, ఉన్న కాలానికి దూరంగా రావాలి అంటే, కథ కళ్ల ముందర కదలాడాలి. అలా కావాలంటే, ఇతిహాసాన్ని దృశ్యమానం చేయాలి. దానికి పాత్రల, సంఘటనల, సంభాషణల సృష్టి చేసి, కథను నడిపించాలి. ఇదీ తిరుపతి వేంకట కవుల ముందున్న సవాలు. చిన్న ఖండ కావ్యాలుగా, పద్య కావ్య కథలుగా, శతక పద్యాల్లో వేల ఉదాహరణలుగా, మన సమాజంలో రామాయణ, భారత, భాగవతాలు నిరంతర జీవధార.

అయినా వీటిని ఎలా ఒక పద్ధతిలో నాటకంగా మలచడం అన్నది కనీసం మహాభారతం వరకూ అయినా, అంతకు ముందర, తెలుగు సాహిత్యంలో గట్టి ప్రయత్నాలూ లేవు. నాటక కళ ఇంకా నిలదొక్కుకోలేదు. ఆ కాలంలో అడుగులు ముందుకేసి, వీరి సృజన, భవిష్యత్ దర్శనం, అంతకు ముందు లేనివి, అమూల్యమైనవి. అందుకే నాటక ధార తొలి కనుక అయిన "పాండవ జననము"లో సూత్రధారుడి ద్వారా ఇలా అనిపిస్తారు."భారత కథను తెలుగులో స్వతంత్రించి నాటకముగ రచించిన వారే లేరు. ఒకవేళనున్నను పాండవ పదచిహ్నమగు నామముంచినవారు లేరు. ఉన్నను సుప్రసిద్ధులు లేరు"

"పారాశర్యమునీంద్రుడు / భారతమున్ వ్రాసె తెలుగు పరిచిరి కవితా / స్వారాజులొక్క మువ్వురు / వీరిరువురు నాటకముగ రచియించిరిలన్"


కవిత్రయ భారతం, పోతన మహా భాగవతాంతర్గత భారత కథ తరువాత, ప్రస్తుత కాలపు తెలుగు వారికి సమీప శతాబ్దంలో, మహాభారత కథ , నాటక రూపంలో ఇన్ని వందల పద్యాలతో ఆరు నాటకాలుగా చెప్పిన వారు ఈ మహాకవులు మాత్రమే. పూర్వ కవుల కన్నా కొత్తదనం చూపడం, ఎప్పుడైనా, ఏ కాలంలోనైనా, కవులు చేయవలసిన పని. దీన్ని వీరు నాంది పద్యంలోనే సాధిస్తారు. అంతకు ముందర కవులెవరూ, పాండవులను మహావిష్ణువు పంచాయుధాలతో పోల్చి చెప్పిన వారు, వ్యాసుడు, నన్నయాదులు, పోతన ఎవరూ లేరు. వీరు చెప్పిన తొలి పద్యమే, కొత్తదనాలకు నిధి. నాటక రచనకు ఉపక్రమిస్తూనే, ఈ జంటకవులు, అటు మూలంలో వ్యాసుడు, ఇటు తమ అనుసృజనలో కవిత్రయం చేయని ఒక పోలిక తెచ్చారు. అది పాండవులను, మహావిష్ణువు అయిదు ఆయుధాలైన శంఖము, గదా, చక్రము,విల్లు, కత్తి, (పాంచజన్యము, కౌమోదకము, సుదర్శనము, శార్ఙ్గము, నందకము) వీటితో పోల్చి ఒక పద్యం చెప్తాడు సూత్ర ధారుడు. నాటకంలో ముందు జరుగబోయే సంఘటనలను సూచితం చేయడం కూడా ఒక సంప్రదాయం. దానికి అనుసారంగా కూడా, ఈ నాటకంలో అయిదుగురు రాజకుమారులు పుట్టబోతున్నారన్న సంకేతం కూడా ఈ నాంది పద్యంలో ఉన్నది.

"కరమున్ పుష్యమెుకండు వేరొకడు రక్షశ్శక్రి సంహారి తీ / కరుడింకొక్కడు శత్రువర్గమునకున్ గాండావలీ శిక్షకున్ /
గురుహొక్కండరి కంఠలుంఠన విభున్ క్రూరంబొకడిట్లి శ్రీ / హరి పంచాయుధపుల్ గడుంగి జగదాహ్లాదంబు గావింతుతన్"

తన పంచాయుధాల ద్వారా విష్ణువు అవతార మూర్తిగా ధర్మ సంరక్షణ చేస్తాడు అన్న పౌరాణిక విశ్వాసానికి అనుగుణంగా, ఈ ఇతిహాసంలో పాండవులే, మహా విష్ణువు ధర్మ సంస్థాపనకు ఉపయోగించిన ఆయుధాలు అన్న సూచన కూడా ధ్వనిస్తుంది తిరుపతి వెంకట కవుల ఈ నవీన కల్పనలో.

ఇక "బావా" అన్న పిలుపు "పాండవ ఉద్యోగము" నాటకంలో 1917 నాటికే ఉపయోగించారు ఈ జంట కవులు. వరుసకు బావే కానీ అంత కన్నా ఎక్కువ కాదు దుర్యోధనుడు. చెల్లెలి భర్తగా అర్జునుడు, బావే కాదు బావ గారు కూడా అయినా అత్త, మామలా బిడ్డలైన కృష్ణుడు, దుర్యోధనుడు, అర్జునుడు కలుసుకునే దృశ్యం తిక్కన భారతంలోనే ఉన్నా, మహేతిహాస రచనలో తను ఎంతవరకూ ఈ ఘట్టానికి ప్రాధాన్యత ఇవ్వగలడో అంతవరకూ ఇచ్చి ముందుకెళ్తాడు తిక్కన. కానీ నాటకంలో రస పోషణ, రసావిష్కరణ, పాత్రల నిర్వహణ అవసరం కనుక తిరుపతి వేంకట కవుల





బాధ్యత పెద్దది. అందుకే, తెలుగు సహజత్వం పాలు పెరిగి, బావా, అన్న సంబోధనతో కృష్ణుడు, దుర్యోధనుడ్ని బుజ్జగించి, మంచి చేసుకుంటాడు. అత్త బిడ్డలు అయిన కుంతి కొడుకు అర్జునుడితో ఒక పద్యం, వెంటనే, గాంధారి కొడుకు తో ఒక పద్యం చెప్పి తన దౌత్య చతురత అక్కడే మొదలు పెడతాడు. రాయబారం నిజానికి ఈ తొలి పద్యాల లోనే మొదలైంది. ముందుగా పదాల కడా కూచుని ఉన్న అర్జునుడిని చూసి ఆత్మీయంగా చేసిన పలకరింపు ఇది -

"ఎక్కడ నుండి రాక ఇటు?యెల్లరున్ సుఖులే కదా? యంతో
భాక్యుల్ నీదుఅన్నలున్ భవ్య మనస్కులు నీదు తమ్ములున్
జక్కగనున్నవారె? భుజశాలి వృకోదరుడుగ్రబాహుడున్
దక్కగ నిల్చి శాంతుగతిం దాను చరించునే తెల్పుమర్జునా?

నాటకం లో ముందు ముందు, కృష్ణుడు, భీముడికే వాదోపవాదం నడుస్తుంది. భీముడు తన సంయమనం కోల్పోయేలా సూటి పోటీ మాటలని, కృష్ణుడు, పాండవుల యుద్ధ సన్నద్ధత పరీక్షిస్తాడు. అందుకే ముందస్తు సూచనగా, ఇక్కడ భీమ ప్రస్తావన ప్రధానంగా చేస్తున్నాడు కృష్ణుడు. ఇక తలాపి తీరుగా గానే అక్కడ సాక్షాత్తూ దుర్యోధనుడు, కౌరవ యువరాజు - వెంటనే తాను అర్జునిడితో మాట్లాడినా దానికన్నా ఇంకా ఎక్కువ ప్రీతి పాత్రంగా మాట్లాడాలి కృష్ణుడు లేకపోతే, మొదటికే మోసం వస్తుంది. అందుకే కడుపులో లేకున్నా కావలించుకునే పద్యం ఒకటి చెప్పించారు తిరుపతి వేంకట కవులు. అదే ప్రఖ్యాత పద్యం. ఈ రచనకు ఇప్పుడు వందేళ్లు

"బావా! ఎప్పుడు వచ్చితీవు? సుఖులే సంతుల్ భ్రాతల్ చుట్టములే?
నీ బాల్యభ్యమ పట్టు కర్ణుడున్, మన్నీలున్ సుఖోపేతులే?
మీ వంశోన్నతి గోరు భీష్ముడున్ మీ మేల్గోరు ద్రోణాది భూ
దేవుల్ సేమముపై నెసంగుదురె? నీ తేజంబు హెచ్చించుచున్

తిరుపతి వేంకట కవుల పద్యం దేశం తిరిగింది. దేశి జనుల నోట భవతారకంగా వెలిగింది. ఈ నాటక ధారలోని ఎన్నో పద్యాలను తిక్కన, పోతన రచనలతో పోల్చి సూక్ష్మ నిశిత పరిశీలన, అధ్యయనం చేయవలసిన సందర్భానికి తెర తీస్తూ, విశాఖలో నేడు సభ జరుగుతున్నది. 1960లో శ్రీకృష్ణ రాయబారము సినిమా తీసినపుడు, వీరి రచనే ఎక్కువగా ఉపయోగించారు. 1910 నుంచి మొదలు పెట్టి, 1917 వరకూ రచన సాగిన ఈ నాటక పరంపరకు, ప్రస్తుతం శత వత్సర సందర్భం. వర్తమానంలోని నాటక సాహిత్యం పై విస్తార దృష్టి పెట్టాలన్న, సంకల్ప రూపేణా, మొజాయిక్ సాహిత్య సంస్థ, సాహిత్య సురభి సంస్థలు 28 డిసెంబర్ సాయంత్రం విశాఖపట్నంలో విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో "పాండవోద్యోగవిజయుల నూరేళ్ళ పండుగ", ప్రత్యేక సభలో, ప్రసంగాలు, 'రాయబారం' నాటక విడియో ప్రదర్శన నిర్వహిస్తున్నవి.

-రామతీర్థ
98492 00385

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

క॥ తమ్ముని కొడుకులు సగపా, లిమ్మని రటు లిప్తపదవ యేనియు నైదూ
ళ్ళిమ్మని రైదుగురకు భ, ర్యమ్ముగ నీతోంచినట్లు మనువుదు వారిక్.

క॥ తనయుల వినిచెదవో యీ, తనయులతో నేమియని స్వతంత్రించెదవో
చనువెలుకదారిని లేదే, ననియగు వంశక్షయంబు నగుంగురునాథా.

శా॥ నేవధర్మము సూతధర్మమును రాశీభూతమై యొప్ప వా
చావాత్సల్యము జూ పెంగర్జుండిటు మాత్సర్యంబు మీ కేల! రా
దా ! వర్జింపుడు కర్ణుచావుపజుకో యత్యంతమో యుద్ధముక్.

ఉ॥ చెల్లియొ చెల్లకో తమకుం జేసిన యెగ్గులు సైంచి రందఱుం
దొల్లిగతించె నెందు నను దూతగం బంపిరి సంధి,, నేయ నీ
పిల్లలు పాపలుం ప్రజలు పెంపు వహింపంగం బొందు నేనెదో!
యొల్లి రణంబు గూర్చెదవొ? యేర్పడం జెప్పుము కౌరవేశ్వరా.

మ॥ అలుంగుటయే యెఱుంగని మహామహితాత్ముండ జాతశత్రుండే
యలిగినాండు సాగరములన్నియు నేకము గాకపోవు క
ర్జులు వనివేపునైన నని నొత్తురు చత్తురు రాజరాజ! నా
పలుకులు విశ్వసింపుము విపన్నుల లోకులం గావు మెల్లరన్.

శా॥ జెండాపై కపిరాజు ముందు సితవాజి శ్రేణియుం గూర్చి నే
దండంబుంగొన తోలుస్యందనము మీంద న్నారి సారించుచుం
గాండీవమ్ము ధరించి ఫల్గునుండు మూంకం జెండుచున్నప్పుండొ
క్కండు న్నీ మొఱ యాలకింపండు కురుక్ష్మానాథ సంధింపంగన్.

ఉ॥ ఎక్కడనుండి రాక యిట ? కెల్లరునుక్ సఖులే కదా? యంతో
భాక్యులు నీదున్ననలును భవ్యమనస్కులు నీదుతమ్ములక్
జక్కంగ నున్న వారె ? భుజశాలి వృకోదరుండ గ్రబాహుడ్
దక్కగ నిల్చి శాంతుగతిందాను జరించునె తెల్పు మర్జునా?

శా॥ బావా ! యెప్పుడు వచ్చి తీవు ? సుఖులే భ్రాతల్ సుతుల్ చుట్టముల్?
నీవాలభ్యముపట్టు కర్ణుండును మన్నీలున్ సుఖోపేతులే?
మీ వంశోన్నతింగోరు భీష్మదును మీ మే ల్గో రు ద్రోణాదిభూ
దేవుల్ సేమముమై నెసంగుదురె ? నీ తేజంబు హెచ్చించుచున్.

ఉ॥ ముందుగ వచ్చితీవు మునుముందుగ నర్జును నేను జూచితిన్
బందుగు లన్నయంశ మది పాయక నిల్చె సహాయ మిర్వురుక్
జెందుట పాడి; మీకు నయి చేసెన సైన్యవిభాగ; మందు మీ
కుం దగుదానిం గైకొనుండు; కోరుట బాలుని కొప్పు మున్నుగోన్.

తే॥ గీ॥ అన్ని యెదలను నాకు దీటైన వారు
గోపకులు పదివేవు రతులంతబలులు
గలరు నారాయణాఖ్యం జెన్నలరువారు;
వార లొకవైపు నే నొక్కవైపు మఱియు

క॥ యుద్ధ మొనరింత్రు వార ల, బద్ధమ్మెందులకు ? నేను బరమాప్తుండనై
యుద్ధమ్ము త్రోవం బోవక, బుద్ధిం బోంచిన సహాయమును బొనరింతుక్)

ఉ॥ ఆయుధయుక్ ధరింప, నని ఖడ్గముగా నొకవట్ల నూరకే
సాయము నేయువాండ; బెలువ న్న నుం బిమ్మట నెగ్గ లాడినక్
దోయిలీ యొగ్గుదుక్; నిజము తొల్ల వచించితిం గోరికొమ్ము నీ
కేయది యిష్టమో; కడమ యీతనిపా లగుం బాడునందదా!

ఉ॥ "అలమునేయనే" నని యదార్థముబల్కి తిం జమ్మి యిట్టి గో
పాలుని నన్నుం గోరితివి ! ఖండనపండితు లగ్ని తేజ లు
త్తాలధనుర్ధరుల్ బహుశతప్రమితుల్ యదుసింహు లందఱిక్
బాలుంగం గైకొనె గురున్నపాలుడు బాలుండనైతి ఇక్కటా!

అవధాన బ్రహ్మలు, జంట కవులు శ్రీ తిరుపతి వేంకట కవులు

టీవీయస్ శాస్త్రి

బ్రాహ్మణులలో, వైదికి శాఖకు చెందినవారు పూర్వపు రోజుల్లో మీసాలు పెంచేవారు కాదు. దానికి విరుద్ధంగా జంటకవులైన తిరుపతి వేంకట కవులు మీసాలు పెంచారు. అదీగాక, కవులకు మీసాలెందుకని ఎవరో అధిక్షేపించి నపుడు, సంస్కృతంలోనూ, తెలుగులోనూ తమను మించిన కవులు లేరని సవాలు చేస్తూ, మీసాలు ఎందుకు పెంచారో, వారి పద్యంలోనే విందాం!

దోసమటం చెఱింగియు దుందుడు కొప్పగ పెంచినారమీ,
మీసము రెండు బాసలకు మేమె కవీంద్రులమంచు దెల్పగా
రోసము కల్గినన్ కవివరుల్ మము గెల్వుడు గెల్చిరేని యీ
మీసము తీసి మీ పద సమీపములం దలుంచి మ్రొక్కమే.

అని వివిధ కవితా గోష్ఠులలో, అవధాన సభలలో సవాల్ విసిరిన , మేటి కవివరేణ్యులు తిరుపతి వేంకట కవులు. వారి మాటలే పద్యాలు. ఇలా పద్యాన్ని పామరుడి దగ్గరికి కూడా తీసుకువెళ్ళిన అవధాన బ్రహ్మలు అయిన తిరుపతి వేంకట కవులను గురించి తెలుసుకుందాం!

వీరిద్దరిలో మొదటివారైన శ్రీ దివాకర్ల తిరుపతి శాస్త్రి గారు, 26-03-1872 న పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎండగండి అనే గ్రామంలో జన్మించారు. ఈ వూరు భీమవరానికి దగ్గరలో ఉంది. ఈ గ్రామాన్ని చూసే భాగ్యం నాకు కలిగింది. అక్కడ వారి వంశస్తులు ఎవ్వరూ లేరు . వారి స్మారక చిహ్నాలు కూడా లేవు. ఆయన తండ్రి వేంకటావధాని గారు కూడా గొప్ప వేదపండితుడు, సూర్యోపాసకుడు. తిరుపతిశాస్త్రి గారి విద్యాభ్యాసం అంతా బూర్ల సుబ్బారాయుడు, గరిమెళ్ళ లింగయ్య, పమ్మి పేరిశాస్త్రి, చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగార్ల వద్ద జరిగింది. చర్ల బ్రహ్మయ్య శాస్త్రి గారి వద్ద చదువుకునే సమయంలో తిరుపతిశాస్త్రి గారికి చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి సహాధ్యాయి. వీరిద్దరూ, శ్రీ చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గారి ప్రియ శిష్యులు. వీరిలో ప్రత్యేకత ఏమంటే, అమితమైన ధారణ శక్తి కలిగి ఉండటం. ఏకసంతాగ్రహులు. షట్ శాస్త్రాలను క్షుణ్ణంగా అభ్యసించారు. వీరు ఏకోదరులు కాకపోయినా, సొంత అన్నదమ్ములుగా ఉండేవారు. సరస్వతీదేవి కన్నబిడ్డలుగా చరిత్రలో మిగిలిపోయారు. అవధానాలతో తెలుగు దేశమంతా జైత్రయాత్ర చేసారు. ఆ రోజుల్లో వీరిని అవధానాలలో ఎదుర్కొన్న ప్రముఖులలో కొప్పరపు కవులు, శ్రీ వేంకట రామకృష్ణ కవులు ముఖ్యులు. అవధానాలలో వీరిని ఢీ అంటే ఢీ ఎదుర్కొన్నారు పైన చెప్పిన కవులు. ఆ అవధానాలలోని పద్యాలు, వాదోపవాదాలు సాహితీ ప్రియుల నాలుకలపై నేటికీ నాట్యమాడుతున్నాయి.

వీరిద్దరు కలసి వంద సంస్కృత మరియు తెలుగు గ్రంధాలు, నాటకాలు, అనువాద గ్రంధాలను వ్రాసారు. వీరు రచించిన 'పాండవ ఉద్యోగ విజయములు' నాటకంలోని పద్యాలు తెలుగునాట ఊరూరా పండితుల, పామరుల నోట మారుమ్రోగాయి, నేటికీ మారు మ్రోగుతున్నాయి. వీరు వ్రాసిన గ్రంధాలలో ముఖ్యమైనవి: పాండవ ఉద్యోగ విజయములు, పాండవ జననం లాంటి నాటకాలు, శ్రవణానందం, దేవీభాగవతం, శ్రీనివాస విలాసం, బుద్ధ చరితం, ధాతు రత్నాకరం లాంటి గ్రంధాలు విశేషంగా పండిత ప్రశంసలు పొందాయి. శ్రీ చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గారి వద్ద శిష్యరికాన్ని పూర్తిచేసుకొని, ఇక వీరి అవధానాల జైత్ర యాత్రను కొనసాగిస్తూ, వివిధ సంస్థానాధీసుల చేత గండపెండేరాలు మరియూ అనేక సత్కారాలు పొందారు. తిరుపతిశాస్త్రి గారికి 1898 లో వివాహం జరిగింది. అప్రతిహతంగా సాగుతున్న వీరి కవితాయాత్రలో ఒక అపశ్రుతి దొర్లింది . శ్రీ తిరుపతిశాస్త్రి గారు మధుమేహం వల్ల అతి చిన్నవయసులోనే, 1920 నవంబర్ లో మరణించారు.

ఆ మహానుభావుడు మరణించిన తరువాత కూడా శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారు, తిరుపతి వేంకటకవుల పేరుతోనే కొన్ని గ్రంధాలు వ్రాసారు, అవధానాలు నిర్వహించారు. వీరి అవధానాలలో అతి ప్రత్యేకమైన విశేషమేమంటే, పద్యంలో మొదటి రెండు పాదాలు ఒకరు చెబితే, చివరి రెండు పాదాలు మరొకరు చెప్పేవారు. భౌతికంగా వారు ఇరువురైనప్పటికీ, మానసికంగా ఒక్కరే, అని అర్ధం చేసుకోవచ్చు! అలా వారు చెప్పిన పద్యాలు, వ్యాకరణ దోషాలు లేకుండా, నాలుగు పాదాలు ఒకరు చెప్పినట్లే అతికేవి. ఒకసారి వ్రాసిన పద్యాన్ని తిరిగి చూసుకుంటే, దానిలో ఎటువంటి తప్పులుండేవి కావు. వీరిద్దరూ బందరులో నిర్వహించిన అష్టావధానాలు, శతావధానాలు తెలుగు సాహితీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. అదీ వారిద్దరి మధ్య ఉన్న అవగాహన. భార్యాభర్తల మధ్య కూడా ఈ అవగాహన ఉండదేమో!

శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి ప్రమోదూత నామ సంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి సోమవారం అనగా 1870 ఆగస్టు 8న తూర్పు గోదావరి జిల్లా కడియం గ్రామంలో జన్మించారు. వీరిది పండిత వంశం. ఆయన ముత్తాత తమ్ముడు వేంకటేశ్వర విలాసము, యామినీ పూర్ణతిలక విలాసము అనే గొప్ప గ్రంధాలను రచించిన మహా పండితుడు. అదీకాక, ఆయన సేకరించిన అనేక తాళపత్ర గ్రంధాలు వేంకటశాస్త్రి గారి చేతికందాయి. ఇక పువ్వుకు సుగంధం అబ్బింది. కొంత కాలం గడిచిన తరువాత వీరి మకాంను యానాంకు మార్చారు. యానాంలో వేంకటశాస్త్రి గారు తెలుగు, ఆంగ్లం, సంస్కృతం భాషలు అధ్యయనం చేసారు. కానుకుర్తి భుజంగరావు, అల్లంరాజు సుబ్రహ్మణ్య కవిరాజు గార్ల వద్ద అక్కడ శిష్యరికం చేసారు. 18 ఏండ్ల వయసులో యానాం వేంకటేశ్వరస్వామి గురించి వ్రాసిన శతకంలో వ్యాకరణ దోషాల గురించి పండితులు విమర్శించారు. దీనిని వీరు సవాల్ గా స్వీకరించి, అవమానంగా భావించి సంస్కృత వ్యాకరణం నేర్చుకోవడానికి వారాణాసి వెళ్ళాలని నిశ్చయించుకున్నారు. కానీ, ఆర్థికమైన ఇబ్బందులు వల్ల కాశీకి వెళ్ళలేక పోయారు. అదీగాక, ఆయనకు పుట్టుక నుండి ఒక కన్నుకు సంబంధించిన సమస్య కూడా ఉండేది. అయినా, ఆ తరువాతి కాలంలో పట్టువదలక తన కాశీయాత్రను విజయవంతంగా పూర్తిచేసారు.


తరువాత వేంకటశాస్త్రి గారు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారి వద్ద విద్యాభ్యాసం కొనసాగించారు. ఆ తరువాత శ్రీ చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గారి వద్ద శిష్యరికం చేసారు. అక్కడే, తిరుపతిశాస్త్రి గారిని, వీరిని ఒకటిగా చేసింది సరస్వతీదేవి. శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారు, 1903 నుండి 1915 వరకు బందరులోని హిందూ హై స్కూల్ లో తెలుగు పండితునిగా పనిచేసారు. అంటే 12 సంవత్సరాలు ఒకచోటనే ఉన్నారు. వేంకటశాస్త్రి గారు బందరులో పనిచేస్తున్నప్పుడు, తిరుపతిశాస్త్రి గారు పోలవరం రాజాగారి ఆస్థానంలో పండితునిగా ఉన్నారు. చెళ్ళపిళ్ళ వారు అనేక మంది శిష్య ప్రముఖులను తయారు చేసారు. వారిలో ప్రముఖులు: కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు, పింగళి లక్ష్మీకాంతం గారు, వేటూరి ప్రభాకరశాస్త్రి గారు, వేలూరి శివరామశాస్త్రి గారు, కాటూరి వెంకటేశ్వరరావు గార్లు. వేంకటశాస్త్రి గారి ముక్కూ మొహం తెలియని అనేకమంది కూడా ఆయన శిష్యులుగా చెప్పుకునే వారు. అయితే, దానిని శ్రీ వేంకటశాస్త్రి గారు ఎప్పుడూ ఖండించలేదు. అదీ ఆయన శిష్యవాత్సల్యం!

ఈ జంట కవుల కవిత్వంలో, కవితా మాధుర్యంతో పాటు, పౌరుషం కూడా ఒకపాలు కనపడుతుండేది. దానికి ఉదాహరణనే, ప్రారంభంలో చెప్పిన పద్యం. 1938లో శ్రీ వేంకటశాస్త్రి గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణతో సత్కరించి, తమ్ముతాము గౌరవించుకున్నారు. 1949 లో నాటి మద్రాస్ ప్రభుత్వం, వీరిని ఆస్థానకవిగా నియమించింది. తిరుపతి వేంకట కవులు ప్రాచీన, నవీన కవితోద్యమానికి వారధిగా నిలిచారు. ఈ జంట కవుల స్నేహబంధం గొప్పది. వేంకటశాస్త్రి వారాణసి వెళ్ళి తిరిగివచ్చిన తరువాత మొదటి సారిగా శ్రీ తిరుపతిశాస్త్రి గారితో కలసి కాకినాడలో జంటగా శతావధానం నిర్వహించారు. ఆ తరువాత జీవితాంతం ఆ సాహితీ మూర్తులు ఒకటై జీవించారు. ఇద్దరు అసంఖ్యాకంగా అవధానాలు నిర్వహించారు. సన్మానాలు అందుకున్నారు. తిరుపతిశాస్త్రి గారు వేంకటశాస్త్రి గారిని తన గురువుగా భావించారు. అడయారు వెళ్ళినపుడు అనీబిసెంట్ ప్రశంసలు అందుకున్నారు. వెంకటగిరి, గద్వాల, ఆత్మకూరు, విజయనగరం, పిఠాపురం సంస్థానాలు సందర్శించి తమ ప్రతిభను ప్రదర్శించి సత్కారాలు , సన్మానాలు పొందారు.

పోలవరం జమీందారు గారు వారి ప్రతిభను గుర్తించి, ఎడ్విన్ ఆర్నాల్డ్ రచించిన లైట్ ఆఫ్ ఆసియా గ్రంధాన్ని తెలుగులోకి అనువదించమని కోరారు. అంతేకాక, తమ సంస్థానంలో కవులుగా చేరమని అర్థించారు . అయితే, శ్రీ వేంకటశాస్త్రి గారు స్వేచ్ఛాజీవి. ప్రలోభాలు చూపి ఆయనను ఎవరూ బంధించలేరు. తిరుపతిశాస్త్రి గారి కోరిక మీద, స్నేహవాత్సల్యంతో అందుకు ఆయన అంగీకరించారు. ఆ విధంగా వారు తమ మకాంని కాకినాడకు 1901లో మార్చారు. 1889లో పిఠాపురం రాజు ప్రారంభించిన 'సరస్వతి' అనే సాహితీ పత్రిక వీరి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కేవలం ఈ పత్రిక కోసం వీరు 'బాల రామాయణం', 'ముద్రారాక్షసం', 'మృచ్ఛకటికం' గ్రంధాలను వీరు సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారు. 1918లో పోలవరం జమీందార్ గారి మరణం వారిని కృంగతీసింది. సరైన ఆశ్రయం లభించలేదు. అయితే , సరిగ్గా ఆ సమయంలోనే వీరిని గోలంక వీరవరం జమీందార్ అయిన శ్రీ రావు రామాయమ్మ గారు ఆదరించి, భరణం ఏర్పాటు చేసి, పోషించింది. వీరు రవీంద్రనాథ్ ఠాగూర్ గారి రచనలను, ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించారు. అమ్మా! సరస్వతీదేవీ, కేవలం నీ దయవలనే మేము ఎన్నో సన్మానాలు అందుకొన్నాము అని చెప్పిన ఈ క్రింది పద్యాన్ని తిలకించండి, వారి వినయ విధేయతలు, కూడా ద్యోతకమవుతాయి.

ఏనుగు నెక్కినాము, ధరణీంద్రులు మ్రొక్కగ నిక్కినాము, స
న్మానము లందినాము, బహుమానములన్ గ్రహియించినార, మె
వ్వానిని లెక్క పెట్టక నవారణ దిగ్విజయంబొనర్చి ప్ర
జ్ఞా నిధులంచు పేరు గొనినాము, నీ వలనన్ సరస్వతీ!

అవధానాలలో వారు చెప్పిన అనేక 'ఆశు కవిత్వపు' పద్యాలు,



ఛలోక్తులు, సమయస్ఫూర్తి చాలా ప్రసిద్ధి చెందాయి . కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు, వీరిని తన గురువుగారుగా ఎప్పుడూ కొనియాడేవారు. శ్రీ వేంకటశాస్త్రి గారిని గురించి వారు ఒక పద్యం అద్భుతంగా ఈ క్రింది విధముగా చెప్పి ధన్యులయ్యారు.

అలనన్నయకు లేదు తిక్కనకు లేదా భోగమస్మాదృశుం
దలఘు స్వాదు రసావతార ధిషణాహంకార సంభార దో
హల బ్రహ్మీమయమూర్తి శిష్యుడైనాడన్నట్టి దావ్యోమ పే
శల చాంద్రీ మృదుకీర్తి చెళ్ళపిళ వంశస్వామి కున్నట్లుగన్

పూర్వపు కవులైన నన్నయ్య, తిక్కనలకు దక్కని గౌరవం, మా గురువు గారైన శ్రీ వేంకటశాస్త్రి గారికి దక్కింది, ఎందువలనో తెలుసా: నా లాంటి శిష్యుడిని కలిగినందుకు. చూడండీ! కవిసమ్రాట్ చతురత. ఒక పక్క గురువుగారి గొప్పతనం చెబుతూ, తన స్వాతిశయాన్ని అద్భుతంగా చెప్పుకున్నారు. శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి గారు గొప్ప మానవతావాది. వీరు కవికోకిల శ్రీ జాషువా గారి పాదాలు కడిగి, వారికి కాలికి గండపెండేరం తొడిగి, ఇలా అన్నారు:- "ఈ మహాకవి పాదాలు తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అని. ఇక వీరి 'పాండవోద్యోగ విజయములు' అనే నాటకాన్ని 'కురుక్షేత్రం' పేరుతో పెక్కు నాటక సంస్థలు, నటులు నాటకంగా అనేక సార్లు ప్రదర్శించారు. ఈ మహనీయుడు, 1950లో మహాశివరాత్రి నాడు శివసాయుజ్యం చెందారు. చాలా గొప్ప విశేషం ఏమిటంటే, వీరి పాండవోద్యోగ విజయాలలోని పద్యాలను, నటులు తప్పుగా చదివితే, ప్రేక్షకులు సవరించేవారు. అంత ప్రజా బాహుళ్యం చెందిన పద్యాలు అవి. ఈ నాటికీ ఉత్సాహవంతులైన నటులు, ఆ నాటకాలు ఆడుతూ, ఆ పద్యాలు పాడుతూ, అనుదినం వారిని మనకు గుర్తు చేస్తూనే వున్నారు.

వారి నాటకాల ద్వారా అనేక మంది నటులు ప్రఖ్యాతమైన పేరు తెచ్చుకున్నారు. వారిలో ముఖ్యులు, బందా, అద్దంకి, సి.యస్.ఆర్. రఘురామయ్య, పీసపాటి, షణ్ముఖి, ఏ. వి. సుబ్బారావు, మాధవపెద్ది మున్నగువారు. ప్రస్తుతం శ్రీ గుమ్మడి గోపాలకృష్ణగారు వీరి నాటకాన్ని తన చక్కని గాత్రంతో, హావ భావాలతో అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. బావా ఎప్పుడు వచ్చితీవు, చెల్లియో చెల్లకో, జెండాపై కపిరాజు, అలుగుటయే యెరుంగని... లాంటి పద్యాలు నా చెవిలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ అవధాన బ్రహ్మల చరిత్ర మరొకసారి నా కలం నుండి జాలువారటం నా అదృష్టం. ఈ సాహితీమూర్తులకు, అవధాన బ్రహ్మలకు ఘనమైన నివాళిని సమర్పించుదాం!

Dwaraka

అమృతమూర్తికి అశ్రునివాళి



ఆకలితో వున్నవారికి కన్నతల్లిలా అన్నంపెట్టి ఊరందరిచేత మా అమ్మగారు అని ఆప్యాయంగా పలుకరిస్తూ, ప్రతీఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా చూసుకునే మా మాతృసమానులు కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 1935
మరణం : 28-12-2017

డి.ఎస్.ప్రసాద్ ఆర్కే స్వచ్ఛంద సంస్థ

నడిపూరు దేముడు మాష్టారు

శ్రీ ఫణి హౌసింగ్ ఏఈ, బుచ్చెయ్యపేట

అశ్రుతాంజలి



కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 00-00-1935
మరణం : 28-12-2017

అందర్నీ ఆప్యాయంగా స్వంత బిడ్డల్లా అక్కున చేర్చుకునే మాతృమూర్తి, కుటుంబ ఉన్నతికే కాకుండా ఊరందరి శ్రేయస్సు కోరుకునే మంచితనం మూర్తీభవించిన మానవతామూర్తి కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణం వారి కుటుంబానికే కాకుండా గ్రామానికే తీరనిలోటు. దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...

టి. కొండలరావు, ఎంపిడీఓ

జి. జగన్నాధరాజు, ఇంజనీరింగ్ అధికారి

పంచాయితీ కార్యదర్శులు మండలపరిషత్, బుచ్చెయ్యపేట

మండలపరిషత్ సిబ్బంది బుచ్చెయ్యపేట

శ్రద్ధాంజలి



మంచితనానికి మారుపేరుగా నిలిచి, అందర్నీ ఆప్యాయంగా పలుకరించే మా మాతృసమానురాలు కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 935
మరణం : 29-12-2017

కె.వి. సత్యనారాయణ, ఎంఈఓ బుచ్చెయ్యపేట

బి. త్రినాధరావు, హెచ్ఎం వడ్డాది హైస్కూల్

గుర్రం నూకరాజు జిల్లా వర్క్ ఇన్స్పెక్టర్ల సంఘం అధ్యక్షులు

లైసెన్డ్ సర్వేయర్ల సంఘం బుచ్చెయ్యపేట మండలం

అమృతమూర్తికి అశ్రునివాళి



ఆకలితో వున్నవారికి కన్నతల్లిలా అన్నంపెట్టి ఊరందరిచేత మా అమ్మగారు అని ఆప్యాయంగా పలుకరిస్తూ, ప్రతీఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా చూసుకునే మా మాతృసమానులు కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 1935
మరణం : 28-12-2017

లూలూరు భూనిర్వాసితుల సంఘం

లోపూడి
ఎల్. సింగవరం
బంగారుమెట్ట
ఎల్.బి.పి. అగ్రహారం
వడ్డాది

అమృతమూర్తికి అశ్రునివాళి



కల్మషంలేని వ్యక్తిత్వంతో తనతోపాటు ఉన్న ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉన్నతస్థాయిలో ఉండాలని ఎప్పుడూ చిరునవ్వుతో కోరుకునే మీ అభిమతం చాలా గొప్పది. పేరుకు తగ్గట్టుగానే రాజసం కనబరిచే మా మాతృసమానులు కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణానికి చింతిస్తూ, దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటూ... మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 00-00-1935
మరణం : 28-12-2017

కె.వి.వి. శివ తహశీల్దార్, బుచ్చెయ్యపేట	**బి. రామారావు** హెచ్‌డిటి	**సిహెచ్. రాజశేఖర్** ఎంఆర్ఐ
వై. రమణమూర్తి సీనియర్ అసిస్టెంట్	**పి. వెంకటేష్** జూనియర్ అసిస్టెంట్	**ఎన్. హరీష్** మండల సర్వేయర్
జెట్టి సుధాకర్ విఆర్ఓ	**వి.జి.బి. దేవ్ (రాజు)** విఆర్ఓ	**ఆసరి శ్రీనువాసరావు** విఆర్ఓ
జి. మోదినాయుడు విఆర్ఓ	**వి. మధువంశీ** విఆర్ఓ	**కె. శ్రీను** ఆపరేటర్

విఆర్వో ల అసోసియేషన్, బుచ్చెయ్యపేట మండలం

శ్రద్ధాంజలి



అందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంచితనానికి మారుపేరుగా నిలిచి, అందరిచేత నోరారా అమ్మా అని పిలుపించుకున్న కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 00-00-1935
మరణం : 28-12-2017

ఎస్. అప్పలరాజు ఎపిఓ, ఎన్ఆర్ఈజీఎస్ బుచ్చెయ్యపేట మరియు టెక్నికల్ అసిస్టెంట్స్

మండల విఆర్‌పిల అసోసియేషన్ మరియు **సీనియర్ మేట్స్**

మనసున్న రాజమాతకు కన్నీటి నీరాజనాలు



మంచిమనిషి, నిగర్వి, నిస్వార్థపరులు చోడవరం నియోజకవర్గ ప్రజలకు విశేషసేవలందిస్తూ, చోడవరం నియోజకాభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్. రాజు గారి మాతృమూర్తిగా, పేదప్రజలకు ఎప్పుడూ నేనున్నానంటూ ముందుండి, అందరి సమస్యలను తీరుస్తూ... కుటుంబ ఉన్నతే ముఖ్యంగా కాకుండా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వుండాలని ఎల్లప్పుడూ కోరుకునే మా మాతృసమానులు కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారి మరణం వారి కుటుంబానికే కాకుండా యావత్తు గ్రామప్రజలకు తీరనిలోటు. వారు చేసిన మేలును ఎల్లప్పుడూ మా హృదయాలలో సుస్థిరంగా వుంటాయని తెలుపుతూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కలిదిండి సావిత్రమ్మ గారు
జననం : 1935 మరణం : 28-12-2017
M/o. కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, శాసనసభ్యులు, చోడవరం

చోడే కొండమ్మ ఎంపిపి, బుచ్చెయ్యపేట	**దాడి సూర్యనాగేశ్వరరావు** వైస్ ఎంపిపి	**మామిడి సురేంద్ర** జెడ్పీటీసీ, బుచ్చెయ్యపేట	**గేదెల సత్యనారాయణ** డెయిరీ డైరెక్టర్, కోమాళ్లపూడి	**బత్తుల తాతయ్యబాబు** మాజీ ఎంపీపీ
ఎంవీవీ సత్యనారాయణ మాజీ ఎంపీపీ	**దొంకిన అప్పలనాయుడు** గోవాడ సుగర్స్ డైరెక్టర్	**జి.కోటేశ్వరరావు** మండలటీడీపీ అధ్యక్షుడు	**వియ్యపు అప్పారావు** మాజీ జెడ్పీటీసీ	**కోరుకొండ రవికుమార్** డీసీసీబి డైరెక్టర్, తురకలపూడి
ముచ్చకర్ల తాతయ్యలు పిఏసిఎస్ అధ్యక్షులు	**తమరాన దాసు** మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, ఎల్బీపురం	**వెలంకాయల అప్పలనాయుడు** సీనియర్‌టీడీపీ నాయకులు ఆర్.భీమవరం	**నాగులాపల్లి సత్యనారాయణ** సర్పంచ్, రాజాం	**బత్తుల అరుణ** సర్పంచ్, వడ్డాది
గొలగాని శ్రీనువాస్ యాదవ్ గొలగాని రాజారావు సర్పంచ్, మల్లాం	**అదట్రావు వెంకటసత్యవతి వరహాలబాబు** సర్పంచ్, లోపూడి	**దొడ్డి కిషోర్** సర్పంచ్. వి.ఆర్.ఆర్.పేట	**కోట సత్యనారాయణ** సర్పంచ్, నీలకంఠాపురం	**మలిరెడ్డి బాబ్జీ** సర్పంచ్.ఆర్.భీమవరం
ముచ్చకర్ల భవానీ సర్పంచ్, కొండపాలెం	**కొసనం గణేష్** సర్పంచ్, గున్నెంపూడి	**కరణం లక్ష్మి** సర్పంచ్, చింతపాక	**అదట్రావు నారాయణమ్మ** సర్పంచ్, కొండెంపూడి	**రేణం అప్పారావు** సర్పంచ్.ఎల్.సింగవరం
గేదెల వెంకయమ్మ సర్పంచ్, కోమాళ్లపూడి	**వజ్రపు శ్రీను** ఎంపిటీసీ, చింతపాక	**రుత్తల రాము** ఎంపిటీసీ, పెదపూడి	**మరిశా సతీష్** ఎంపిటీసీ, రాజాం	**దొండా అరుణ** ఎంపిటీసీ, లోపూడి
ఇమంది విమల ఎంపిటీసీ, చిట్టియ్యపాలెం	**అదట్రావు సత్యనారాయణ** ఎంపిటీసీ, కొండెంపూడి	**కొప్పోజు సీతమ్మ** ఎంపిటీసీ, గున్నెంపూడి	**సయ్యపురెడ్డి శ్రీనువాసరావు** ఉపసర్పంచ్, వడ్డాది	**సుంకర సూరిబాబు** పాలసంఘం అధ్యక్షుడు బుచ్చెయ్యపేట
దాడి పెదగోవింద కస్పా నీటి సంఘం అధ్యక్షుడు, వడ్డాది	**మంచాల గోవిందరావు** పిహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, వడ్డాది	**బంటు శ్రీనువాసరావు** పిహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, బుచ్చెయ్యపేట	**సీతా మాణిక్యం** పిఏసిఎస్ ఉపాధ్యక్షులు, బుచ్చెయ్యపేట	**సీతా నరసింహనాయుడు** పాలసంఘం అధ్యక్షుల, పోలేపల్లి
అల్లంకి వెంకటప్పారావు మాజీ సర్పంచ్ మంగళాపురం **ఉమాదేవి,** మాజీ ఎంపిటీసీ	**సాయం రాజశేఖర్ (శేషు)** మండల తెలుగుయువత అధ్యక్షుడు	**దాసరి సత్యారావు** మాజీ సర్పంచ్, చిట్టియ్యపాలెం	**కొంగా అప్పారావు** మాజీ సర్పంచ్, కరక	**సోమిరెడ్డి వెంకటరమణమూర్తి నాయుడు** ఉపసర్పంచ్, గున్నెంపూడి
కొసిరెడ్డి సంతోష్ సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్	**ఆది మంగ** సాక్షరభారత్, వడ్డాది.	**అద్దిపల్లి సన్యాశిరావు** సాక్షరభారత్, దిబ్బిడి	**కొత్తపల్లి ఈశ్వరరావు** సాక్షరభారత్, బుచ్చెయ్యపేట.	**బావిశెట్టి నూకరాజు** బోర్లు మెకానిక్స్

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

నీలకంఠాపురంలో మేలుకొలుపు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని నీలకంఠాపురంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా ఉత్సాహంగా మేలుకొలుపు నిర్వహిస్తున్నారు. భక్తులు వేకువజామునే లేచి ఊరంతా తిరుగుతూ గీతాలాపనలు చేస్తున్నారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. గత 20 రోజుల నుండి ఈ పూజలు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో సమరసత సేవా సమితి మండల కన్వీనర్ ఎం.వి.నాగేశ్వరరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసం

మంత్రి అయ్యన్నపాత్రుడు



మాడుగులలో 5కే రన్ ప్రారంభిస్తున్న దృశ్యం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
నర్సీపట్నాన్ని క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అబీద్స్ సెంటర్ నుంచి జన్మభూమి 5కె రన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. తరువాత ఎన్టీఆర్ స్టేడియంలో 5కె రన్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆటలు, క్రీడలతోనే మంచి ఆరోగ్యం వస్తుందన్నారు. నర్సీపట్నంలో రెండు కోట్లతో ఇండోర్‌స్టేడియం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ రోజున స్టేడియంకు శంకుస్థాపన చేస్తామన్నారు. ముందుగా షటిల్ బ్యాడ్మింటన్, బాక్సింగ్ శిక్షణ ప్రారంభిస్తామన్నారు. విశాఖ గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రతిభ గల క్రీడాకారులున్నారని, సరైన సదుపాయాలు అందుబాటులేక ఇబ్బందులు పడుతునే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. పెదబొడ్డుపల్లి చెరువు చుట్టూ, రవాణా



5కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పీలా, ఆర్డీవో సూర్యకళ

ఆనకట్ట చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నర్సీపట్నానికి క్రీడా ఉప కేంద్రం మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలలో నైపుణ్యం సంపాదిస్తే ఆరోగ్యంతో పాటు చదువులోను, ఉద్యోగాలలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. 5కే రన్‌లో విజేతలకు బాల బాలికలకు వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు వేర్వేరుగా అందించారు. మెరుగైన ప్రదర్శనలకు గాను కన్సొలేషన్ బహుమతులు, ఉత్సాహంగా పాల్గొన్న వృద్ధులకు, విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. 5కె రన్ విజయవంతం చేయడానికి సహకరించిన కళాశాలలు, పాఠశాలలవారికి, వాకర్స్ వారికి, లయన్స్‌క్లబ్‌వారికి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఏఎస్పీ అరిఫ్‌హఫీజ్, ఆర్డీవో కె.సూర్యారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సీహెచ్ సన్యాసి పాత్రుడు, ఎంపీపీ సుకల రమణమ్మ, సెట్విస్ సీఈవో వెంకటేశ్వరరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గెలియట్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

మాడుగులలో... జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ఏడు గంటలకు బస్టాండ్ ఆవరణలో ఎంపీడీవో ఎస్‌డేవిడ్ రాజ్, తహశీల్దార్ లోకవరపు రామారావు, మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్, సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, వైస్ ఎంపీపీ పెరుమాళ్ళ వెంకటరావు ఐదు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో కొత్త జెండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామారావు, ఎస్.ధనుంజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు పదవ తేదీన జన్మభూమి కార్యక్రమంలో జిల్లా మంత్రి అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా బహుమతులు అందిస్తామని చెప్పారు. ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ పరుగు పందాలలో డి.సురవరం, కసూర్బిబా పాఠశాల, ఎం.కోడూరు పాఠశాల, మాడుగుల, కేజేపురాల పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఆర్‌సీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. ఈ పోటీలలో నలుగురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు విజేతలుగా నిలిచారని వారికి బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కొంకి అప్పారావు, సూప రింటెండెంట్ డెవిడ్



5కె రన్ ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ రమాకుమారి

బెరాక్య, పంచాయతీ కార్యదర్శి చదరం రామ సత్యనారాయణ, పి.సూర్యనారాయణ వర్మ, ఉపాధ్యా యులు కోడూరు కొండలరావు, బాటీ మాస్టారు, ఎ.ప్రసాదరావు, జగన్నాథరావు, సూర్యనారాయణ, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కశింకోటలో.... మండలంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి బయ్యవరం వరకు ఆదివారం 5కె రన్ తహశీల్దార్ జ్ఞానవేణి అధ్వర్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దంపతులకు పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం 5కె రన్ కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కూడా పాల్గొన్నారు. 5కె రన్‌లో పాల్గొన్న పేద విద్యార్థులకు కాళ్లకు చెప్పులు లేకపోవడంతో ఎమ్మెల్యే సొంత నిధులతో చెప్పులను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ ఈ రోజు జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పీలా కార్యక్రమాన్ని నిర్వహించిన జ్ఞానవేణిని అభినం దించారు. 5కె రన్ చంద్రబాబునాయుడు దృష్టికి వెళు ౦దని, జన్మభూమి కార్యక్రమం నిర్వహణలో జిల్లాలో తహశీల్దార్ మూడవ స్థానంలో నిలిచారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎంపీ సూర్యకళ, పార్టీ మండల అధ్యక్షుడు మలసాల రమణారావు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, పెంటకోట రాము, నిమ్మదల త్రినాధరావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, ఉగ్గిర రమణమూర్తి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ,



మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్‌ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహే శ్వరరావు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో... జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహించారు.వడ్డాది జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక తహశీల్దార్ కే.వి.వి. శివ జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభించారు. అక్కడి నుండి కేబీ రోడ్డులో దిబ్బిడి వరకు వెళ్లి తిరిగి వచ్చారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం రోజుకి అరగంటైనా వాకింగ్ చేయాలని సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం 5కే రన్‌ను నిర్వహించిందన్నారు.ఎంపీడీఓ టి.కొండలరావు, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, మాజీ జెడ్పీటీసీ వియ్యపు అప్పారావు, ఎల్బీపురం సర్పంచ్



5కె రన్‌లో పాల్గొన్న ఎంపీపీ వినోద్‌రాజు



5కే రన్‌లో పాల్గొన్న అధికారులు

తమరాన దాసు, కళాశాల ప్రిన్సిపాల్ పి.ప్రభాకరరావు, హైస్కూల్ హెచ్ఎం బి.త్రినాధరావు, ఎంఈఓ సత్యనారాయణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, కళాశాల, హైస్కూల్, కేజీబీ పాఠశాల విద్యార్థులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... ఎలమంచిలి మున్సిపాలిటీలోను, రూరల్ మండలం పురుషోత్తం పురంలోను ఆదివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కె రన్ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో గురవప్ప కళ్యాణ మండపం వద్ద మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్‌లు జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభించగా గ్రామీణ మండలంలో మండల అధ్యక్షురాలు కొలుకులూరి వెంకట పద్మావతి, ఆత్మా ఛైర్మన్ విజయబాబులు జెండా ఊపి 5కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, యువకులలో పోటీతత్వం ఏర్పడడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు ఆనంద్‌కుమార్, రన్నింగుకు వచ్చిన యువకులకు ఏటీఆర్ పేరుమీద టీషర్టులు అందించారు. ఇలాగే రూరల్ మండలంలో కూడా రన్నింగుకు వచ్చిన వారికి ఎంపీడీవో సందీప్ టీషర్టులను అందించారు. ఈ రెండు కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీను, కౌన్సిలర్లు బి.చంద్రరావు, మళ్ల శైలజ, పిల్లా హైమావతి, పిట్టా శ్రీను, పదాల సూరిబాబు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏపీ జగన్నాథం తదితరులు హాజరుకాగా రూరల్‌లో వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ ఎల్.లోవరాజు, మండల టీడీపీ అధ్యక్షులు కాండ్రకోట చిరంజీవి, గెంజి శ్రీను, కొలగాని నాగేశ్వరరావు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో... క్రమం తప్పకుండా ప్రతి నిత్యం వ్యాయామం, క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎం.పి.పి వినోద్‌రాజు అన్నారు. మండల కేంద్రం ఎస్.రాయవరంలో ఆదివారం ఉదయం జరిగిన 5వ విడత జన్మభూమి 5 కే రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్రీడలు,వ్యాయామాలు ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం పొందడానికి దోహదపడతాయన్నారు. ఆనందాన్ని మించిన సంపద ఏదీ లేదని , ఆనందం ఆరోగ్యం క్రీడల ద్వారానే పొందగలమన్నారు. కావున దైనందిన జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతీ ఒక్కరూ వ్యాయామానికి కాస్త సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.ఎన్.ఎస్.మూర్తి, అమలకంటి పాపారావు, గోరంట్ల సత్తిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నగర సంకీర్తన

అనకాపల్లి, న్యూస్‌లీడర్: శ్రీనూకాంబిక అమ్మవారి భక్తబృందం అధ్వర్యంలో మా ఇంటిరా నూకమ్మ అనే కార్యక్రమాన్ని శనివారం రాత్రి మొల్లేటి శ్రీనివాసరావు దంపతులు నివాసంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ధనుర్మాసం సందర్భంగా శ్రీనూకాంబిక అమ్మవారి ఉత్సవమూర్తిని గోదాదేవిగా అలంకరించి నగర పురవీధులలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని స్వర్ణ జ్యుయలర్స్ అధినేత, శ్రీనూకాంబిక దేవస్థానం డైరెక్టర్ సూరిశెట్టి రాముడు దంపతులు ప్రారంభించారు. కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు కొణతాల తారకేష్, ఆళ్ల రాము, పీలా ఉమామహేష్, భక్తజన సభ్యులు పాల్గొన్నారు.

16న బౌద్ధమేళా

అనకాపల్లి, న్యూస్‌లీడర్: సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య సంయుక్త అధ్వర్యంలో మండలంలోని శంకరం గ్రామం సమీపంలో గల బొజ్జన్నకొండ వద్ద ఈ నెల 16న కనుమ పండగ రోజున బౌద్ధమేళా ఘనంగా నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణం, విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు ఉదయం 9గంటలకు బౌద్ధ బిక్షువులతో కలిసి బౌద్ధ పతాకావిష్కరణ, కొండపైకి శాంతి ర్యాలీ, కొండ గృహలో చైతన్యవందనం, పూజలు తదితర కార్యక్రమాలు అనంతరం బౌద్ధ ధమ్మలు బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల తొమ్మిది నెలలుగా బకాయిపడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొత్తూరు పంచాయతీ పారిశ్శు కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని, వారికి కనీసం వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జన్మభూమి సభలను ప్రజల ధనంతో పార్టీ ప్రచార సభలుగా పండగ వాతావరణంలా నడిపించాలని అధికారులను ఆదేశించారని, పారిశుద్ధ్య కార్మికులకు పండగలు చేసుకోవడానికి వేతనాలు ఇవ్వాలని ఎందుకు ఆదేశించరని ప్రశ్నించారు. కార్మికులకు బకాయిపడ్డ వేతనాలు చెల్లించకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.నాయుడు, ముప్పిడి రాము, చంద్రరావు, అర్జున, నేస్తాలు, సూర్యనారాయణ, మాణిక్యం పాల్గొన్నారు.

గోతుల పూడ్చివేత



గోతులను పూడ్చుతున్న ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని పూడిమడక రోడ్డులో గల ఆర్టీసీ సమీపంలో పుల్‌బాగ్ రోడ్డు జంక్షన్‌లో గోతులను ఆమ్‌ఆద్మీపార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరినాథ్‌బాబు అధ్వర్యంలో పూడ్చారు. గత ఆరు నెలలుగా గోతులు పడి ఉండడంతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పిక్క, ఇసుక, సిమెంట్ కలిపి కాంక్రీట్‌తో పూడ్చారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు మావూరి రవికుమార్, కార్యకర్తలు ఎం.శ్రీనివాసరావు, అడ్డబోయిన నారాయణరావు, కాండ్రేగుల రామకృష్ణ, స్థానికులు బొడ్డేడ దేవయ్య, ఎస్.గణేష్ కుమార్, కాసు బ్రహ్మానందం, ఆర్.లక్ష్మణరావు, ఎన్.జితేంద్ర, ఎస్.జ్ఞానేంద్రరావు, ఎస్.నారాయణరావు పాల్గొన్నారు.

అభివృద్ధి ఘనత చంద్రబాబుదే

ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ



సభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పీలా, కమిషనర్ సుభాని

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ అనకాపల్లి పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కిందని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం నూకాంబిక అమ్మవారి ఆలయం ప్రక్కన గల కళ్యాణ మండపం వద్ద ఏర్పాటైన 26, 27, 28వార్డులకు చెందిన జన్మభూమి సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి పేద ప్రజల సంక్షేమానికి అమలు చేయాని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. మహిళలను చైతన్యవంతులను చేయాలని, ఆర్థికంగా పురుషులతో సమానంగా ఉండాలని డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చి కోట్లాది రూపాయలు నిధులను అందజేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ ఏడాది అనకాపల్లి పట్టణ డ్వాక్రా మహిళలకు కోటి 40లక్షల రూపాయలు వడ్డీలేని రుణాలను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేసి పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతీ ఒక్కరూ భాగస్వాములై పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అంది పుచ్చుకొని వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఇళ్లలో చెత్తను రోడ్లపైన, కాలువల్లోను వేయకుండా జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన డబ్బాల్లోనే తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి వేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో అనకాపల్లి పట్టణ త్రాగునీటి అవసరాలకు 5ఎంఎల్‌టి అందిస్తే ప్రస్తుతం 10ఎంఎల్‌టిని అందిస్తున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా త్రాగునీరు పైపులైన్లు వేసి ఇంటికి ట్యాబ్‌లను బిగించడం జరుగుతుందన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు. పట్టణంలో డ్వాక్రా మహిళలకు 90రోజులు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలకు ఇప్పటికి 90కుట్టు మిషన్లను ఉచితంగా అందించామన్నారు. ఈ ఏడాది ఆఖరినాటికి అనకాపల్లి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ పనులను వందశాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎప్పుడు కరెండు వచ్చేదో, ఎప్పుడు కరెంటు పోయేదో పరిస్థితులు దాపురించాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 24గంటలూ విద్యుత్ అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హుద్‌హుద్ తుఫాన్‌లో అతలాకుతలమైన విశాఖపట్నాన్ని బస్సులోనే వారం రోజులుండి సుందర పట్టణంగా తయారు చేసి 24 గంటలలో విద్యుత్ సరఫరాను అందించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే పీలా అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ సుభాని, టీపీఆర్వో రజనికుమారి, బీఎస్ఎంకె జోగినాయుడు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

28వార్డులో... పట్టణంలో 28వ వార్డులో గ్రహణం మొర్రి వ్యాధితో బాధపడుతున్న షేక్ రుక్షానా 13నెలల పాపకు సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో ఆరులక్షల రూపాయల ఖర్చుతో ఆపరేషన్‌ను నిర్వహించారు. ఈ ఆపరేషన్‌కు నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరు లక్షల రూపాయలను వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఆపరేషన్ జరిగిన 13నెలల పాప ఆరోగ్యంగానే ఉందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే పీలాని కలిసి వారి ఆనందాన్ని పంచుకున్నారు.

సుందరయ్యపేటలో... కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మొండిపాలెం గ్రామాన్ని తరలిస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే ఇప్పటికీ నిలబెట్టుకోలేదని ఆ గ్రామానికి చెందిన సుందరయ్యపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన జన్మభూమి సభలో యువకులు నిలదీశారు. గ్రామంలో డ్రైనేజీలు, రోడ్లు బాగోలేదని గ్రామస్తులు తెలిపారు. ఉగాది నాటికి మీ గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలను అందించడం జరుగుతుందని ఈవోఆర్డీ అప్పలరాజు శాంతింపజేశారు. సర్పంచ్ రేఖా అమ్మాజీ, రేఖా రమణమూర్తి, శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ రాపేటి రాము, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తగరంపూడిలో... మండలంలోని తగరంపూడి గ్రామంలో ఆదివారం జన్మభూమి - మా ఊరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు వారి యొక్క సమస్యలను దరఖాస్తులు చేసి అధికారులకు విన్నవించుకోవాలని, దీని ద్వారా వారు సమస్యలను పరిశీలించి పరిష్కారమార్గం చూపిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరికి అందు ఉండి వారికి చెందిన సాధక బాధలు ఇక్కడ తెలుపుకోవాలని చెప్పారు. అనంతరం ప్రత్యేక అధికారి శోభ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్య పరిరక్షణకు మహిళలు ఎక్కువగా ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. గ్రామాలలో ప్రతీ ఒక్కరు బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముమ్మిన రాములమ్మ,



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట సావిత్రి

ఎంపీడీవో పి.వెంకటరమణ, ఎంపీటీసీ అండిబోయిన అప్పలరాజు, టీడీపీ నాయకులు సక్కా చెల్లయ్య, ఎంఈవో దివాకర్, వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో.. గ్రామసభలద్వారా ప్రజాసమస్యలు గుర్తించి పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తుందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈవో జయప్రకాష్ నారాయణ అన్నారు.శనివారం పెదమదీన, చింతపాక గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సంక్షేమపథకాలను పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వ హించారు. అంతకు ముందు జరిగిన కొండపాలెం గ్రామసభలో అధికారులు సాధికార మిత్రల విధులను ప్రజలకు వివరించారు. ఆయా కుటుంబాలలో ఉన్న సమస్యలను సాధికార మిత్రల ద్వారా గుర్తించి ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. గున్నెంపూడి గ్రామసభలో ఏడాది క్రితం జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులు నేటికీ కూడా పరిష్కారం కాలేదని స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు మండిపడ్డారు. శ్మశాన వాటిక ఆక్రమణలు తొలగించాలని, ఏఎన్ఎంను నియమించాలని, ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని ఏడాది క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ కూడా పరిష్కారం కాలేదన్నారు.ఈ కార్యక్రమాలలో మండల ప్రత్యేకాధికారి కేశవపాండే, ఎంపీడీఓ కొండలరావు,తహశీల్దార్ కేవివి శివ, ఎంపీపీ చోడే కొండమ్మ, సర్పంచ్‌లు ముచ్చకర్ల భవానీ, కె.గణేష్, వియ్యపు అనిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊంజల్ సేవ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం రాత్రి ఊంజల సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఊంజలసేవ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్లు సకలా గోవిందరావు దంపతులు, కుప్పిలి జగన్మోహన్ దంపతులు, తిమ్మాపాత్రుని చక్రవర్తి దంపతులు, శ్రీరామదాసు గోవిందరావు దంపతులు, శిల్పి స్వర్ణ కంకణధార గ్రహీత విల్లూరి పరమేశ్వరరావు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊంజలసేవ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలు రేసు అప్పలచారి నూరే సతీష్, పులఖండం గిరిబాబు, కోరాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలం కేజేపురం ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ తల్లి కర్రి దమయంత్రి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో కలసి అప్పలరాజు పురంలో ఉన్న శ్రీలలితాదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు 30 దుప్పట్లు, రెండు పూటలా భోజన సదుపాయం ఏర్పాటు చేశామని ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ, రాపేటి గోవింద, కర్రి నాగమణి ఆదివారం ఉదయం తెలిపారు. అనంతరం కేజేపురం గ్రామంలో కర్రి దమయంతి కుటుంబీకులు 50 దుప్పట్లను పంపిణీ చేశారు. మృతి చెందిన కర్రి దమయంత్రి కుటుంబాన్ని, మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు, మాడుగుల నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, జీఎస్ఎన్ సేవా ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మజ్జి రామారావు, కర్రి మల్లిఖార్జునరావు, కర్రి భాస్కరరావు, సర్పంచ్ పెంటకోట అప్పారావు, ఆడారి కన్నారావు, కేవీఎస్ అప్పారావు, బి.శ్రీనివాసరావు, అళ్ల శివకుమార్, కాళ్ల అప్పలనాయుడుతో పాటు కేజేపురం గ్రామానికి చెందిన గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పరవాడ తాత్కాలిక సీఐగా కృష్ణారావు

పరవాడ, న్యూస్‌లీడర్:



పరవాడ పోలీసుస్టేషన్ తాత్కాలిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పీవీవీఎస్ఎన్ కృష్ణారావు శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో డీటీసీలో పనిచేసి అక్కడ నుంచి విశాఖపట్నం వీఆర్‌కెకి బదిలీ అయ్యారు. అక్కడ నుంచి నేరుగా పరవాడ పోలీసు స్టేషన్‌కి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీసీహెచ్ స్వామినాయుడు సిట్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.